# రాజ్య సంస్కరణ

TGBIL/26/A6717 | RAJYA SAMSKARANA | తెలుగు దినపత్రిక

'రాజ్య సంస్కరణ' ఈ-పేపర్ కోసం ఇక్కడ స్కాన్ చేయండి..

మేడ్చల్ మల్కాజిగిరి | సంపుటి : 1 | సంచిక : 9 | ఆదివారం | 23.08.2026 | పేజీలు : 8 | వెల రూ. 2

Medchal Malkajgiri | Volume: 1 | Issue: 9 | Sunday | 23.08.2026 | Pages: 8 | Rate: 2





# ఛాత్రోన్ కీ గూంజ్

## విద్యార్థుల స్వరం.. రాహుల్ గళం

- యువత ఆశగా మారుతున్న ట్రెండ్
- చదువుపై ప్రశ్నలు.. భవిష్యత్తుపై ఆశలు
- యూత్ భవిష్యత్తుపై కొత్త రాజకీయ చర్చ

దేశ విద్యా వ్యవస్థలో పేరుకుపోతున్న సమస్యలను నేరుగా విద్యార్థుల గొంతుతో దేశం ముందుకు తీసుకెళ్లేందుకు రాహుల్ గాంధీ చేపట్టిన 'ఛాత్రోన్ కీ గూంజ్' కార్యక్రమం ఇప్పుడు రాజకీయ చర్చకు కొత్త దిశ చూపిస్తోంది. నీట్, సీబీఎస్ఈ పరీక్షలు, కోచింగ్ కేంద్రాలపై పెరుగుతున్న ఆధారపడటం, వైద్య విద్య ఖర్చులు, విద్యా రంగంలో ప్రైవేటీకరణ వంటి అంశాలను రాహుల్ గాంధీ ఈ కార్యక్రమం ద్వారా ప్రశ్నిస్తున్నారు. కోటాలో విద్యార్థులతో నేరుగా మాట్లాడిన ఆయన, వారి సమస్యలు, ఆశలు, భయాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. త్వరలో పట్నా, ప్రయాగ్‌రాజ్‌లో విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి, ఢిల్లీలో భారీ కార్యక్రమంతో ఈ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యంతో సాగుతున్నారు. ఈ కార్యక్రమం వెనుక ఉన్న ప్రధాన ఆలోచన ఒక్కటే విద్య అందరికీ సమానంగా అందాలి.. ప్రతిభకు ఆర్థిక పరిస్థితి అడ్డంకి కాకూడదు. కుటుంబాలు పిల్లల చదువు కోసం కోచింగ్ ఫీజుల రూపంలో భారీగా ఖర్చు చేస్తున్న సమయంలో ప్రభుత్వ విద్యా రంగంపై పెట్టుబడులు పెరగాల్సిన అవసరాన్ని రాహుల్ గాంధీ ప్రస్తావిస్తున్నారు. దీంతో విద్యార్థుల సమస్యలు కేవలం పరీక్షల వరకు పరిమితం కాకుండా, దేశ భవిష్యత్తు, యువత అవకాశాలు, విద్యా విధానం, సామాజిక సమానత్వం వంటి విస్తృత అంశాలుగా మారుతున్నాయి. యువత గొంతును రాజకీయ వేదికపై బలంగా వినిపించాలనే ప్రయత్నంగా 'ఛాత్రోన్ కీ గూంజ్' ఇప్పుడు ఆసక్తిని రేపుతోంది.

# మహిళలే దేశానికి అతిపెద్ద బలం

## నిరూపించుకోవాల్సిన అవసరం లేదు

### పుణె 'ఛాత్రోన్ కీ గూంజ్'లో రాహుల్ గాంధీ

పుణెలో జరిగిన 'ఛాత్రోన్ కీ గూంజ్' కార్యక్రమంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మహిళల స్వాతంత్ర్యం, గుర్తింపుపై కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళలు దేశానికి అతిపెద్ద బలం, సంపద అని అన్నారు. దేశంలోని 70 కోట్ల మంది మహిళలు తమకంటూ ప్రత్యేక ప్రయాణాలు, ఆలోచనలు, కలలు కలిగి ఉన్నారని పేర్కొన్నారు. మహిళలు పురుషుల కంటే ఎక్కువ సున్నితత్వం, దయ, దూరదృష్టి కలిగి ఉంటారని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. మహిళలు తమ ప్రతిభను ఎవరికీ నిరూపించుకోవాల్సిన అవసరం లేదని రాహుల్ స్పష్టం చేశారు. కుటుంబ బంధాలు మహిళల జీవితంలో భాగమే అయినా, అవే ఆమె మొత్తం గుర్తింపుగా మారకూడదని అన్నారు.


వివరాలు3లో..



# 'ఛాత్రోన్ కీ గూంజ్' కాదు 'పైసే కీ గూంజ్'

- పైసలిచ్చి తెచ్చుకుంటున్నారు
- రాహుల్ సభ మనీ షో అంటూ విమర్శలు

పుణెలో రాహుల్ గాంధీ నిర్వహించిన 'ఛాత్రోన్ కీ గూంజ్' కార్యక్రమం చుట్టూ రాజకీయ దుమారం రేగుతోంది. కాంగ్రెస్ సభకు జనాన్ని సమీకరించేందుకు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు డబ్బులు చెల్లించిందని బీజేపీ ఆరోపించింది. బీజేపీ మహారాష్ట్ర అధికార ప్రతినిధి నవనాథ్ బన్ మాట్లాడుతూ.. ఒక్కో ఇన్‌ఫ్లూయెన్సర్‌కు రూ.30 వేల నుంచి రూ.35 వేల వరకు చెల్లించేందుకు ఆఫర్లు ఇచ్చిన వీడియోలు బయటకు వచ్చాయని పేర్కొన్నారు. ప్రయాణ ఖర్చులు భరించడంతో పాటు కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయడానికి ఈ మొత్తాలు ఇస్తున్నారని ఆరోపించారు. సుమారు 3 వేల మందికి ఇలాంటి చెల్లింపులు జరిగితే రూ.9 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు ఖర్చు అవుతుందని బీజేపీ లెక్కలు చెప్పింది. అందుకే కార్యక్రమాన్ని 'ఛాత్రోన్ కీ గూంజ్' కాకుండా 'పైసే కీ గూంజ్'గా బీజేపీ అభివర్ణించింది. (3లో..)


3లో..

# జడ్జి కావాలంటే...! ఏడాది ప్రాక్టీస్ చాలు

### సుప్రీంకోర్టు కీలక నిర్ణయం

సివిల్ జడ్జి నియామకానికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక మార్పు చేసింది. 2025 మేలో ఇచ్చిన తీర్పులో నిర్దేశించిన మూడేళ్ల న్యాయవాద అనుభవాన్ని ఒక సంవత్సరానికి తగ్గించింది. శుక్రవారం ఇచ్చిన 2:1 మెజారిటీ తీర్పులో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఏజీ మసీహ్ ఈ నిర్ణయం వెల్లడించారు. ఏడాది న్యాయవాద ప్రాక్టీస్ పూర్తి చేసిన అభ్యర్థులు ఎంపికైతే వెంటనే రెగ్యులర్ జడ్జీలుగా కాకుండా రెండేళ్ల శిక్షణ వ్యవస్థలోకి వెళ్తారు. తొలుత ఏడాది రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీలో శిక్షణ, తరువాత ఏడాది సీనియర్ న్యాయాధికారులు, హైకోర్టు జడ్జీల వద్ద లా క్లర్క్‌షిప్ చేయాలి.


3లో..

# న్యాయమే ఆర్థిక వృద్ధికి పునాది

### 'న్యాయ-నామిక్స్'పై సీజేఐ వ్యాఖ్యలు

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ న్యాయవ్యవస్థకు ఆర్థికాభివృద్ధికి ఉన్న సంబంధాన్ని వివరించారు. శనివారం బార్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన 11వ బ్రిక్స్ లీగల్ ఫోరమ్‌లో 'న్యాయనామిక్స్' అనే కొత్త భావనను ప్రస్తావించారు. చట్టబద్ధ పాలన, ఆర్థిక వ్యవస్థ పరస్పరం విడదీయరానివని చెప్పారు. దేశ ఆర్థికాభివృద్ధి మొదలైన తర్వాత సంస్థలు అవసరం కాదని, ఆర్థిక వృద్ధికి బలమైన సంస్థలే పునాది అని సీజేఐ స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థ ప్రజల్లో నమ్మకాన్ని పెంచడంతో పాటు చట్టాల అమలులో స్థిరత్వం, ముందుగా అంచనా వేయగల పరిస్థితులను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.


3లో..

# జడ్జీలు దేవుళ్లు కారు తీర్పులు తప్పొచ్చు

### జడ్జిమెంట్ కంటే న్యాయమే ముఖ్యం

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్ తన వీడ్కోలు ప్రసంగంలో కీలక వ్యాఖ్యలు చేశారు. "న్యాయమూర్తులు దేవుళ్లు కారు.. ప్రతి తీర్పు సరైనదే అవుతుందని చెప్పలేం" అని స్పష్టం చేశారు. న్యాయమూర్తి బాధ్యత కేవలం చట్టాన్ని సరిగ్గా వర్తింపజేయడం కాదని, న్యాయం జరిగేలా చూడటమే అసలు లక్ష్యమని చెప్పారు. కోర్టుకు వచ్చే వ్యక్తిని కేవలం పిటిషనర్‌గా చూడకుండా, అతని వెనుక ఉన్న మనిషిని అర్థం చేసుకోవాలని సూచించారు. న్యాయ ప్రక్రియకు వినయం, బాధ్యత, నిజాయితీ చాలా అవసరమని జస్టిస్ కరోల్ పేర్కొన్నారు.




# వందేమాతరం రగడ

### కాంగ్రెస్ నిర్ణయంపై బీజేపీ ఫైర్

వందేమాతరం గీతం విషయంలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా తప్పుబట్టింది. కాంగ్రెస్ కార్యక్రమాల్లో వందేమాతరంలోని తొలి రెండు చరణాలు మాత్రమే పాడాలన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీజేపీ తీర్మానం చేసింది. ఆగస్టు 19న కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం రాజకీయ సౌలభ్యం, ఓటుబ్యాంకు రాజకీయాల కోసం జాతీయ గీతం గౌరవాన్ని తగ్గించే ప్రయత్నమని బీజేపీ ఆరోపించింది. (2లో..)



# రేవంత్ అమెరికా టూర్ బ్రేక్ వెనుక రీజన్!?

- » వాన్స్, మమ్దానీ భేటీలే అడ్డంకా?
- » అసలు స్టోరీ ఇదేనంటూ ప్రచారం

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదిత అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం రాజకీయ అనుమతి నిరాకరించడం చర్చనీయాంశంగా మారింది. అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్, న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీతో భేటీలను రేవంత్ షెడ్యూల్‌లో చేర్చినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే ఈ సమావేశాలను విదేశాంగ మంత్రిత్వ శాఖకు ముందుగా తెలియజేయలేదని, రాజకీయ అనుమతి ప్రక్రియలో భాగంగా ప్రతిపాదించలేదని సమాచారం. తెలంగాణ సీఎంవో అమెరికా, బ్రిటన్ పర్యటనలకు అనుమతి కోరగా.. బ్రిటన్ పర్యటనకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చి, అమెరికా పర్యటనను తిరస్కరించింది. దీంతో కేంద్రం తెలంగాణ ప్రభుత్వాల మధ్య రాజకీయ వివాదం మొదలైంది. (వివరాలు 2లో..)

# వెనక నుంచి కుట్రలు ఎందుకు? ముందుకు రండి..తేల్చుకుందాం



### పార్టీలో కుట్ర జరుగుతోందన్న కొండా సురేఖ

టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ రాసిన లేఖ కాంగ్రెస్‌లో కొత్త చర్చకు తెరలేపింది. తనను, తన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని కొందరు పార్టీ నేతలు అవమానకర వ్యాఖ్యలు చేయిస్తున్నారని ఆమె ఆరోపించారు. తనకు ఇచ్చిన క్రమశిక్షణ కమిటీ నోటీసుకు ఇప్పటికే వివరణ సమర్పించానని గుర్తుచేసిన సురేఖ.. ఆ తర్వాత కూడా తనపై విమర్శలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. (2లో..)



# గచ్చిబౌలిలో కూలిన ఏడంతస్తుల భవనం

### ఇద్దరు మృతి.. అక్రమ కట్టడంతోనే ప్రమాదం

హైదరాబాద్ గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో ఏడంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో రమణారెడ్డి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడగా, అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. భవనం కూలడంతో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌పై శకలాలు పడడంతో స్థానికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. (వివరాలు 2లో..)

# అక్రమ నిర్మాణాలపై కొరడా

### కట్టడాలు తొలగిస్తామన్న రంగనాథ్



గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో ఏడంతస్తుల భవనం కూలిన ఘటన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. అంజయ్యనగర్‌లోని అక్రమ నిర్మాణాలన్నింటినీ గుర్తించి తొలగిస్తామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిని ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఆయన సహాయక చర్యలను పర్యవేక్షించారు. (వివరాలు 2లో..)

# సచివాలయం ముందు గుంత

### లంకెబిందల కోసమే తవ్వారా?

### సర్కారుపై కేటీఆర్ సెటైర్లు

హైదరాబాద్‌లో రోడ్ల దుస్థితిపై మరోసారి రాజకీయ విమర్శలు మొదలయ్యాయి. తెలంగాణ సచివాలయం ముందే భారీ గుంత తవ్వి అలాగే వదిలేయడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. ఓ నెటిజన్ ఈ గుంతకు సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేయగా, అది వైరల్‌గా మారింది. సచివాలయం వంటి అత్యంత కీలక ప్రాంతంలోనే రోడ్డుపై ఇంత పెద్ద గుంత ఉంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందని పలువురు కామెంట్లు చేస్తున్నారు. రోజూ పోలీసులు, అధికారులు, ప్రజలు తిరిగే ప్రాంతంలో గుంతను పూడ్చకుండా వదిలేయడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. గుంతలో పడి ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది? అంటూ ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. జీహెచ్ఎంసీ అధికారులు రోడ్లపై పరిస్థితిని స్వయంగా పరిశీలించరా? ఫిర్యాదు వస్తేనే స్పందించాలా? అంటూ నెటిజన్లు నిలదీస్తున్నారు. (వివరాలు 2లో..)



# భూ సమస్యలపై మంత్రి పొంగులేటి సీరియస్



### పెండింగ్ దరఖాస్తులపై కఠిన హెచ్చరిక

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారుల పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామా అర్జీల పరిష్కారంలో జాప్యం చేయొద్దని అధికారులను ఆదేశించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురిచేస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. (2లో..)




# 22ఏ భూములపై కిషన్ రెడ్డి ఫైర్

### భూభారతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ

రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల పేరుతో భారీగా అక్రమాలు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన భూభారతి పోర్టల్ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణకు డిమాండ్ చేశారు.



# 22ఏ భయంతో ప్రజలకు వేధింపులు

### తక్షణమే జాబితా నుంచి తొలగించండి

### రేవంత్ సర్కారుపై హరీశ్ రావు ఆగ్రహం

బోడుప్పల్ పరిధిలోని తిరుమల మెడోస్, లక్ష్మీ గణపతి కాలనీ, హేమానగర్ కాలనీలకు చెందిన 22ఏ బాధితులను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు కలిశారు. (వివరాలు 2లో..)

# రేవంత్ అమెరికా టూర్ బ్రేక్ వెనుక!

- వాన్స్, మమ్దానీ భేటీలే అడ్డంకా?
- అసలు స్టోరీ ఇదేనంటూ ప్రచారం



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపాదిత అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం రాజకీయ అనుమతి నిరాకరించడం చర్చనీయాంశంగా మారింది. అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్, న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీతో భేటీలను రేవంత్ షెడ్యూల్‌లో చేర్చినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే ఈ సమావేశాలను విదేశాంగ మంత్రిత్వ శాఖకు ముందుగా తెలియజేయలేదని, రాజకీయ అనుమతి ప్రక్రియలో భాగంగా ప్రతిపాదించలేదని సమాచారం. తెలంగాణ సీఎంవో అమెరికా, బ్రిటన్ పర్యటనలకు అనుమతి కోరగా.. బ్రిటన్ పర్యటనకు కేంద్రం క్లియరెన్స్ ఇచ్చి, అమెరికా పర్యటనను తిరస్కరించింది. దీంతో కేంద్రం తెలంగాణ ప్రభుత్వాల మధ్య రాజకీయ వివాదం మొదలైంది.

**రాజకీయ కారణం కాదన్న కేంద్రం**

కేంద్రం మాత్రం ఈ నిర్ణయం రాజకీయ వివక్షతో తీసుకున్నది కాదని స్పష్టం చేసింది. విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ప్రకారం.. ముఖ్యమంత్రులు, ఇతర ప్రముఖుల విదేశీ పర్యటనలకు రాజకీయ అనుమతి ఇచ్చే ముందు వారి హోదాకు తగిన కార్యక్రమాలు ఉన్నాయా, పర్యటన ఉద్దేశం సరైనదేనా అనే అంశాలను పరిశీలిస్తారు. అమెరికా పర్యటనకు ప్రతిపాదించిన కార్యక్రమం ఈ ప్రమాణాలకు అనుగుణంగా లేదని భావించడంతో అనుమతి ఇవ్వలేదని తెలిపారు. రేవంత్ ప్రతిపాదిత అమెరికా పర్యటనలో వాన్స్, మమ్దానీతో సమావేశాలు ఉన్నా, వాటిని కేంద్రంతో చర్చించలేదని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ముఖ్యమంత్రి అమెరికా వెళ్లడమే సమస్య కాదని, ప్రతిపాదిత కార్యక్రమం సరైన మార్గంలో కేంద్ర పరిశీలనకు రాలేదన్నదే ప్రధాన కారణమని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి.

**తెలుగు ప్రవాసుల నేపథ్యంలో ఆసక్తికర పరిణామం**

రేవంత్ అమెరికా పర్యటనకు ప్రాధాన్యం ఉండటానికి మరో కారణం అక్కడి భారీ తెలుగు ప్రవాస జనాభా. అమెరికాలోని భారతీయ అమెరికన్లలో తెలుగు సమాజం సుమారు 14 శాతం ఉండగా, వారి సంఖ్య 12 లక్షలకు పైగా ఉన్నట్లు సమాచారం. న్యూయార్క్ మేయర్ మమ్దానీతో భేటీ కూడా అమెరికా రాజకీయాల్లో ఆయన పెరుగుతున్న ప్రాధాన్యం కారణంగా ఆసక్తిని రేకెత్తించింది. వైస్ ప్రెసిడెంట్ వాన్స్‌తో సమావేశం కూడా ఉన్నతస్థాయి రాజకీయ భేటీగా మారేది. అయితే ఈ కార్యక్రమాలను తెలంగాణ సీఎంవో సంబంధిత అమెరికా వర్గాలతో నేరుగా సంప్రదించినట్లు, విదేశాంగ శాఖ ద్వారా ముందుగా అధికారికంగా ప్రాసెస్ చేయలేదని కేంద్ర వర్గాలు చెబుతున్నాయి. బ్రిటన్ పర్యటనకు అనుమతి రావడం, అమెరికా పర్యటనకు తిరస్కరణ రావడం తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. ఈ వ్యవహారంపై కేంద్రం-రాష్ట్రం మధ్య వివాదం మరింత ముదిరే అవకాశముంది.

# వెనక నుంచి ఎందుకు?

## ముందుకు రండి.. తేల్చుకుందాం

- పార్టీలో కుట్ర జరుగుతోందన్న కొండా సురేఖ



టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి మంత్రి కొండా సురేఖ రాసిన లేఖ కాంగ్రెస్‌లో కొత్త చర్చకు తెరలేపింది. తనను, తన కుటుంబ సభ్యులను లక్ష్యంగా చేసుకుని కొందరు పార్టీ నేతలు అవమానకర వ్యాఖ్యలు చేయిస్తున్నారని ఆమె ఆరోపించారు. తనకు ఇచ్చిన క్రమశిక్షణ కమిటీ నోటీసుకు ఇప్పటికే వివరణ సమర్పించానని గుర్తుచేసిన సురేఖ.. ఆ తర్వాత కూడా తనపై విమర్శలు కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారం వెనుక ప్రత్యక్షంగా కనిపించని వ్యక్తులు ఉన్నారని అనుమానం వ్యక్తం చేస్తూ.. అసలు ఈ వ్యాఖ్యలు చేయిస్తున్నవారు ఎవరో నిష్పాక్షికంగా గుర్తించి, వారిపై పార్టీ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవిని కోరారు.

**విచారణ మధ్య విమర్శలపై అభ్యంతరం**

క్రమశిక్షణ కమిటీ విచారణ కొనసాగుతున్న సమయంలోనే తనపై బహిరంగంగా విమర్శలు చేయడం, రాజకీయ భవిష్యత్తుపై వ్యాఖ్యలు చేయడం, తనపై చర్యలు తీసుకోవాలని మీడియా ముందు డిమాండ్లు చేయడంపై సురేఖ ప్రశ్నలు లేవనెత్తారు. ఇలాంటి వ్యాఖ్యలు కమిటీ స్వతంత్ర నిర్ణయాన్ని ప్రభావితం చేసే ప్రయత్నమా అనే కోణంలో కూడా విచారణ జరపాలని ఆమె కోరారు. పార్టీ క్రమశిక్షణపై తనకు పూర్తి గౌరవం ఉందని స్పష్టం చేస్తూనే, తనపై జరుగుతున్న విమర్శల వెనుక ఉన్న ఉద్దేశాన్ని కూడా పార్టీ నాయకత్వం పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా తాను సీనియర్ బీసీ మహిళా నాయకురాలిగా ఉన్న నేపథ్యంలో తనపై సామూహికంగా తీవ్ర వ్యాఖ్యలు చేయడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. తన రాజకీయ భవిష్యత్తుపై తీర్పులు చెప్పే హక్కు ఎవరికీ లేదన్న భావనను ఆమె లేఖలో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

**పార్టీ విలువలు కాపాడాలని విజ్ఞప్తి**

కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, మహిళా సాధికారత, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి కట్టుబడి ఉందని కొండా సురేఖ పేర్కొన్నారు. ఈ విలువలకు విరుద్ధంగా వ్యవహరించే నేతలపై పార్టీ క్రమశిక్షణ నియమావళి ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తనపై వచ్చిన ఆరోపణలకు తాను ఇప్పటికే వివరణ ఇచ్చిన నేపథ్యంలో.. ఇప్పుడు తన కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న వ్యాఖ్యలపై కూడా పార్టీ స్పందించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఒకవైపు క్రమశిక్షణ కమిటీ విచారణ కొనసాగుతుండగా మరోవైపు బహిరంగ విమర్శలు రావడం పార్టీలో అంతర్గత విభేదాలకు సంకేతమా అనే చర్చ మొదలైంది. తనపై వ్యాఖ్యలు చేస్తున్న వారినే కాకుండా, వారి వెనుక ఉన్న అసలు వ్యక్తులను గుర్తించాలని సురేఖ చేసిన డిమాండ్ ఇప్పుడు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ముందున్న కీలక అంశంగా మారింది.

# భూ సమస్యలపై మంత్రి పొంగులేటి సీరియస్



**పెండింగ్ దరఖాస్తులపై కఠిన హెచ్చరిక**

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారుల పనితీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు, సాదాబైనామా అర్జీల పరిష్కారంలో జాప్యం చేయొద్దని అధికారులను ఆదేశించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పుతూ ఇబ్బందులకు గురిచేస్తే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పదేపదే సూచించినా పనితీరులో మార్పు కనిపించని అధికారులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చేపట్టిన భూ రీసర్వేను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఏడాదిన్నరలోపు వ్యవసాయ భూములు, ఆబాదీ ఆస్తుల రీసర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి వెల్లడించారు.

**క్షేత్రస్థాయిలోనే సమస్యలకు పరిష్కారం**

నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల రెవెన్యూ, హౌసింగ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, సర్వే శాఖల అధికారులతో మంత్రి సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీసర్వే కొనసాగుతోందని తెలిపారు. రీసర్వే జరుగుతున్న గ్రామాల్లో కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. అనంతరం పాముల బస్తీలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. బిల్లులు సకాలంలో వస్తున్నాయా, నిర్మాణంలో ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పరిశీలించి పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.

**రూ.230కే సిమెంట్.. పేదలకు ఇల్లు**

పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సిమెంట్‌ను బ్యాగ్‌కు రూ.230కే అందించే చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి చెందిన 400 మంది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు కేటాయింపు పత్రాలు అందజేశారు. మరో వారం, పది రోజుల్లో మరో 300 మందికి ఇళ్లు అందిస్తామని చెప్పారు. పనులు పూర్తయిన 24 గంటల్లో బిల్లులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. తొలి విడతలో 4.50 లక్షలు, రెండో విడతలో 2.50 లక్షలు, హైదరాబాద్‌లో మరో లక్ష ఇళ్లతో కలిపి ఇప్పటివరకు మొత్తం 8 లక్షల ఇళ్లకు మంజూరు ఇచ్చామని తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో అసంపూర్తిగా మిగిలిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని చెప్పారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు అందే వరకు ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

# 22ఏ భూములపై కిషన్ రెడ్డి ఫైర్

## భూభారతిపై సిట్టింగ్ జడ్జితో విచారణ



రాష్ట్రంలో 22ఏ నిషేధిత భూముల పేరుతో భారీగా అక్రమాలు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన భూభారతి పోర్టల్ వ్యవహారంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేలాది ఎకరాలను నిషేధిత జాబితాలో చేర్చి అక్రమాలకు పాల్పడిందని, కాంగ్రెస్ పాలనలో ఈ భూముల సంఖ్య లక్షల ఎకరాలకు చేరిందని విమర్శించారు. దశాబ్దాలుగా పన్నులు చెల్లిస్తున్న ప్రైవేట్ భూములను కూడా రాత్రికి రాత్రే 22ఏ జాబితాలో చేరుస్తున్నారని ఆరోపించారు. భూముల విషయంలో ప్రజలను వేధిస్తూ, రియల్ ఎస్టేట్ సంస్థలను బెదిరించి వాటాలు తీసుకుంటున్నారని కిషన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ధరణి స్థానంలో తీసుకొచ్చిన భూభారతి వ్యవస్థ ప్రజల్లో నమ్మకం కోల్పోయిందని అన్నారు. ప్రైవేట్ భూముల్లో భారీగా కమీషన్లు అడుగుతున్నారని, ప్రభుత్వ భూములను ఎందుకు విక్రయిస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**బీజేపీ అధికారంలోకి వస్తే రివ్యూ**

22ఏ భూముల వ్యవహారంలో రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఎమ్మెల్యేకు ఇష్టం లేకపోతే భూమిని 22ఏ జాబితాలో చేర్చే పరిస్థితి ఉందని విమర్శించారు. హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న ఓపెన్ భూములపై కూడా కన్నేశారని ఆరోపించారు. భూములపై జరుగుతున్న వివాదాల్లో ప్రజలకు సహాయం చేసేందుకు బీజేపీ లీగల్ సెల్ పనిచేస్తోందని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వస్తే 22ఏ జాబితాలో ఉన్న భూములపై మళ్లీ సమగ్ర పరిశీలన చేపడతామని హామీ ఇచ్చారు. భూభారతి పోర్టల్‌పై పూర్తి స్థాయి విచారణ ద్వారా అసలు వాస్తవాలు బయటకు రావాలని కోరారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలకు రాజకీయ అనుమతులు ఇచ్చే విషయంలో ప్రాధాన్యతను బట్టి నిర్ణయం తీసుకుంటారని, కాంగ్రెస్ హయాంలో ఉన్న నిబంధనలే ప్రస్తుతం కొనసాగుతున్నాయని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# 22ఏ భయంతో ప్రజలకు వేధింపులు

- తక్షణమే జాబితా నుంచి తొలగించండి
- రేవంత్ సర్కారుపై హరీశ్ రావు ఆగ్రహం



బోడుప్పల్ పరిధిలోని తిరుమల మెడోస్, లక్ష్మీ గణపతి కాలనీ, హేమానగర్ కాలనీలకు చెందిన 22ఏ బాధితులను మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు కలిశారు. సర్వే నంబర్ 215, 215 పార్ట్‌లలో సుమారు 1,500 కుటుంబాలు మూడు దశాబ్దాలుగా ఎలాంటి వివాదాలు లేకుండా నివసిస్తున్నాయని తెలిపారు. అలాంటి ఇళ్లను రాత్రికి రాత్రే అర్బన్ ల్యాండ్ సీలింగ్ పేరుతో 22ఏ నిషేధిత జాబితాలో చేర్చడం దారుణమని మండిపడ్డారు. ఇల్లు అమ్ముకోవడానికి రిజిస్ట్రేషన్ కార్యాలయానికి వెళ్లినప్పుడు ఆస్తి ప్రొహిబిషన్‌లో ఉందని తెలియడంతో బాధితులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని చెప్పారు. నిషేధిత జాబితా పేరుతో ప్రజల ఆస్తులను కబ్జా చేసే అధికారం ప్రభుత్వానికి ఎవరు ఇచ్చారని హరీశ్‌రావు ప్రశ్నించారు. చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయిన ఆస్తులపై కొత్త వివాదాలు సృష్టించి కమీషన్ల కోసం ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని పేర్కొన్నారు.

**తక్షణమే జాబితా నుంచి తొలగించాలి**

దశాబ్దాలుగా ప్రశాంతంగా జీవిస్తున్న కుటుంబాలను ఇప్పుడు 22ఏ నిబంధన పేరుతో భయపెడుతున్నారని హరీశ్‌రావు విమర్శించారు. ఆస్తులపై నిషేధం విధించి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. బోడుప్పల్ బాధితులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 22ఏ సమస్య ఎదుర్కొంటున్న ప్రజలు అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. బాధితుల ఆస్తులను కాపాడేందుకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తక్షణమే స్పందించి ఆయా కాలనీలను 22ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించి, బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే బాధితుల తరఫున బీఆర్ఎస్ పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని హెచ్చరించారు.

# సచివాలయం ముందు గుంత

- లంకెబిందల కోసమే తవ్వారా?
- సర్కారుపై కేటీఆర్ సెటైర్లు



హైదరాబాద్‌లో రోడ్ల దుస్థితిపై మరోసారి రాజకీయ విమర్శలు మొదలయ్యాయి. తెలంగాణ సచివాలయం ముందే భారీ గుంత తవ్వి అలాగే వదిలేయడం ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చకు దారితీసింది. ఓ నెటిజన్ ఈ గుంతకు సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేయగా, అది వైరల్‌గా మారింది. సచివాలయం వంటి అత్యంత కీలక ప్రాంతంలోనే రోడ్డుపై ఇంత పెద్ద గుంత ఉంటే పరిస్థితి ఎలా ఉందో అర్థమవుతోందని పలువురు కామెంట్లు చేస్తున్నారు. రోజూ పోలీసులు, అధికారులు, ప్రజలు తిరిగే ప్రాంతంలో గుంతను పూడ్చకుండా వదిలేయడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. గుంతలో పడి ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది? అంటూ ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. జీహెచ్ఎంసీ అధికారులు రోడ్లపై పరిస్థితిని స్వయంగా పరిశీలించరా? ఫిర్యాదు వస్తేనే స్పందించాలా? అంటూ నెటిజన్లు నిలదీస్తున్నారు.

**హుస్సేన్‌సాగర్ పెడతారా?**

వైరల్ పోస్టుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. “సీఎం గారూ.. హుస్సేన్‌సాగర్‌ను ఇక్కడ కూడా పెట్టాలని అనుకుంటున్నారా?” అంటూ సెటైర్ వేశారు. సచివాలయం ముందే ఇంత పెద్ద గుంత ఉందని, దారిలో వస్తూ సచివాలయం వైపు చూస్తే ఎవరైనా అందులో పడిపోయే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించారు. వెంటనే గుంతను పూడ్చే బాధ్యత జీహెచ్ఎంసీకి లేదా అని ప్రశ్నించారు. మరోవైపు “లంకెబిందెల కోసం తవ్వుతున్నారేమో” అంటూ మరో వ్యంగ్య వ్యాఖ్య చేశారు. నవ్వుతున్న ఎమోజీని కూడా జత చేశారు. కేటీఆర్ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో హైదరాబాద్ రోడ్ల నిర్వహణపై మరోసారి చర్చ మొదలైంది. ప్రజల భద్రత దృష్ట్యా గుంతను వెంటనే మూసివేయాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.

# గచ్చిబౌలిలో కూలిన ఏడంతస్తుల భవనం

## ఇద్దరు మృతి.. అక్రమ కట్టడంతోనే ప్రమాదం



హైదరాబాద్ గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో ఏడంతస్తుల భవనం ఒక్కసారిగా కుప్పకూలి ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో రమణారెడ్డి అనే వ్యక్తి తీవ్రంగా గాయపడగా, అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. భవనం కూలడంతో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్‌పై శకలాలు పడడంతో స్థానికుల్లో భయాందోళనలు నెలకొన్నాయి. సమీపంలోని హాస్టల్‌లో ఉన్న విద్యార్థులు భయంతో బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న హైడ్రా, డీఆర్ఎఫ్ బృందాలు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. ప్రాథమికంగా భవనం నాలాను ఆనుకుని కేవలం 50 గజాల స్థలంలో నిర్మించినట్లు అధికారులు గుర్తించారు. నిర్మాణానికి అవసరమైన అనుమతులు లేకుండానే భవనం నిర్మించినట్లు అధికారులు గుర్తించినట్లు సమాచారం. గతంలోనే టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణదారులకు నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది.

**ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదా?**

భవనం నిర్మాణంలో నిబంధనలు పాటించలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణంపై పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్ వాసులు పలుమార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని వారు అంటున్నారు. క్షేత్రస్థాయిలో అధికారుల నిర్లక్ష్యం వల్లే నిర్మాణం కొనసాగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖాజా అనే వ్యక్తి ఈ నిర్మాణాన్ని చేపట్టినట్లు సమాచారం. అంజయ్యనగర్‌లో ప్రమాదకర పరిస్థితుల్లో భవన నిర్మాణాలు జరుగుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే ప్రాంతంలో రెండేళ్ల క్రితం ఐదంతస్తుల భవనం పక్కకు ఒరిగిన ఘటన కూడా చోటుచేసుకుంది. తాజా ఘటనతో అక్రమ నిర్మాణాలపై పర్యవేక్షణ, అనుమతుల పరిశీలనపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. భవనం కూలడానికి అసలు కారణాలు, నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘన జరిగిందా, అధికారుల నిర్లక్ష్యం ఉందా అనే అంశాలపై పూర్తిస్థాయి విచారణ అవసరమనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

# అక్రమ నిర్మాణాలపై కొరడా

## కట్టడాలు తొలగిస్తామన్న రంగనాథ్



గచ్చిబౌలి అంజయ్యనగర్‌లో ఏడంతస్తుల భవనం కూలిన ఘటన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. అంజయ్యనగర్‌లోని అక్రమ నిర్మాణాలన్నింటినీ గుర్తించి తొలగిస్తామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిని ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ఆయన సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఘటనలో ఇప్పటివరకు ఇద్దరు మృతి చెందగా, మరో ఇద్దరు గాయపడినట్లు తెలిపారు. ప్రమాదానికి కారణమైన భవనం యజమాని అందుబాటులో లేడని, బిల్డర్ సాజిద్ పరారీలో ఉన్నట్లు చెప్పారు. కేవలం 50 గజాల స్థలంలో నాలాను ఆక్రమించి ఏడు అంతస్తులతో పాటు పెంట్‌హౌస్ కలిపి మొత్తం ఎనిమిది అంతస్తుల నిర్మాణం చేపట్టినట్లు రంగనాథ్ వివరించారు. ఇలాంటి నిర్మాణాలపై గతంలో సైబరాబాద్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఘటనాస్థలికి సమీపంలోని భవనాలను కూడా పరిశీలించి అవసరమైతే త్వరలోనే కూల్చివేస్తామని హెచ్చరించారు.

**నాలుగు నెలల క్రితమే సీజ్**

ఈ ఘటనపై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన కూడా కీలక వివరాలు వెల్లడించారు. అక్రమ నిర్మాణంపై నాలుగు నెలల క్రితమే ఫిర్యాదులు అందాయని, అప్పుడే నిర్మాణ పనులను నిలిపివేసి భవనాన్ని సీజ్ చేశామని తెలిపారు. అయితే ఇటీవల మళ్లీ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు చెప్పారు. తాజా ప్రమాదానికి ముందు రోజే అధికారులు చర్యలకు సిద్ధమయ్యారని, నోటీసులు ఇవ్వాలని నిర్ణయించిన సమయంలోనే భవనం కూలిపోయిందని వివరించారు. నాలాను ఆక్రమించి నిర్మాణం చేపట్టినట్లు అధికారులు గుర్తించారు. పరిసర ప్రాంతంలో కూడా అనేక అక్రమ కట్టడాలు ఉన్నాయని సృజన తెలిపారు. ప్రధానంగా హాస్టళ్ల కోసం చిన్న స్థలాల్లో భారీ భవనాలు నిర్మించి అద్దెకు ఇస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రమాదం తర్వాత ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, శిథిలాల కింద మరెవరైనా ఉన్నారా అనే అంశాన్ని బృందాలు పరిశీలిస్తున్నాయని రంగనాథ్ తెలిపారు.

**హాస్టళ్ల పేరుతో భారీ నిర్మాణాలు**

అంజయ్యనగర్‌లో చిన్న స్థలాల్లో నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మించి వాటిని హాస్టళ్లుగా వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నాలా భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజా ఘటనతో జీహెచ్ఎంసీ, మున్సిపల్ విభాగాల అనుమతులు, సీజ్ చేసిన తర్వాత కూడా పనులు ఎలా కొనసాగాయనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రమాదం జరిగిన ప్రాంతంలోని ఇతర భవనాలపై కూడా అధికారులు దృష్టి పెట్టారు. నిర్మాణాల భద్రత, అనుమతులు, నాలా ఆక్రమణలపై సమగ్ర పరిశీలన చేపట్టే అవకాశం ఉంది. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తప్పవని హైడ్రా కమిషనర్ స్పష్టం చేయడంతో అంజయ్యనగర్‌లో అక్రమ కట్టడాల యజమానుల్లో కలకలం మొదలైంది.

# వందేమాతరం రగడ

## కాంగ్రెస్ నిర్ణయంపై బీజేపీ ఫైర్



వందేమాతరం గీతం విషయంలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని బీజేపీ తీవ్రంగా తప్పుబట్టింది. కాంగ్రెస్ కార్యక్రమాల్లో వందేమాతరంలోని తొలి రెండు చరణాలు మాత్రమే పాడాలన్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీజేపీ తీర్మానం చేసింది. ఆగస్టు 19న కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం రాజకీయ సౌలభ్యం, ఓటుబ్యాంకు రాజకీయాల కోసం జాతీయ గీతం గౌరవాన్ని తగ్గించే ప్రయత్నమని బీజేపీ ఆరోపించింది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అధ్యక్షతన శనివారం జరిగిన కొత్త జాతీయ పదాధికారుల సమావేశంలో ఈ తీర్మానం ఆమోదించారు. వందేమాతరం గౌరవం, చారిత్రక వారసత్వం విషయంలో ఎలాంటి రాజీకి అంగీకరించబోమని పార్టీ స్పష్టం చేసింది.

**దేశవ్యాప్తంగా అవగాహన కార్యక్రమం**

వందేమాతరం చరిత్ర, అర్థం, జాతీయ ప్రాధాన్యం, స్వాతంత్ర్య పోరాటంలో దాని పాత్రను ప్రజలకు వివరించేందుకు దేశవ్యాప్తంగా ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని బీజేపీ నిర్ణయించింది. పూర్తి వందేమాతరంలో ఆరు చరణాలు ఉన్నాయని, దాని చారిత్రక నేపథ్యం భవిష్యత్ తరాలకు తెలియాల్సిన అవసరం ఉందని పార్టీ పేర్కొంది. ముఖ్యంగా యువతలో అవగాహన పెంచేందుకు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నితిన్ నబీన్ తెలిపారు. వందేమాతరం కేవలం ఒక గీతం కాదని, స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో జాతీయ భావాన్ని బలపరిచిన చారిత్రక ప్రతీకగా బీజేపీ అభివర్ణించింది. మహాత్మా గాంధీ వందేమాతరాన్ని సామ్రాజ్యవాద వ్యతిరేక నినాదంగా పేర్కొన్న విషయాన్ని కూడా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నిర్ణయించింది.

**రాజకీయ సౌలభ్యానికి తలొగ్గమంటున్న బీజేపీ**

వందేమాతరం విషయంలో మతపరమైన ఒత్తిళ్లు, రాజకీయ బుజ్జగింపులు, సంకుచిత ఓటుబ్యాంకు రాజకీయాలకు తావివ్వబోమని బీజేపీ తీర్మానంలో స్పష్టం చేసింది. జాతీయ గీతం గౌరవం, వారసత్వం, జాతీయ స్వభావాన్ని కాపాడటం తమ బాధ్యతగా పేర్కొంది. కొత్త జాతీయ బృందాన్ని ప్రకటించిన కొద్ది రోజులకే బీజేపీ ఈ తీర్మానం చేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. నితిన్ నబీన్ నేతృత్వంలోని కొత్త జాతీయ బృందంలో 65 మంది పదాధికారులు ఉండగా, 51 మంది కొత్త ముఖాలకు అవకాశం లభించింది. ఈ కొత్త టీమ్ ద్వారా పార్టీ సంస్థాగత కార్యక్రమాలను బలోపేతం చేయడంతో పాటు వందేమాతరం అంశాన్ని దేశవ్యాప్తంగా ప్రచారంగా తీసుకెళ్లాలని బీజేపీ నిర్ణయించింది. దీంతో కాంగ్రెస్ నిర్ణయంపై బీజేపీ-కాంగ్రెస్ మధ్య రాజకీయ విమర్శలు మరింత ముదిరే అవకాశం కనిపిస్తోంది.

# మహిళలే దేశానికి అతిపెద్ద బలం

## నిరూపించుకోవాల్సిన అవసరం లేదు.. పుణె 'ఛాత్రోన్ కీ గూంజ్'లో రాహుల్ గాంధీ



**పు**ణెలో జరిగిన 'ఛాత్రోన్ కీ గూంజ్' కార్యక్రమంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మహిళల స్వాతంత్ర్యం, గుర్తింపుపై కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళలు దేశానికి అతిపెద్ద బలం, సంపద అని అన్నారు. దేశంలోని 70 కోట్ల మంది మహిళలు తమకంటూ ప్రత్యేక ప్రయాణాలు, ఆలోచనలు, కలలు కలిగి ఉన్నారని పేర్కొన్నారు. మహిళలు పురుషుల కంటే ఎక్కువ సున్నితత్వం, దయ, దూరదృష్టి కలిగి ఉంటారని తన అభిప్రాయాన్ని వెల్లడించారు. మహిళలు తమ ప్రతిభను ఎవరికీ నిరూపించుకోవాల్సిన అవసరం లేదని రాహుల్ స్పష్టం చేశారు. కుటుంబ బంధాలు మహిళల జీవితంలో భాగమే అయినా, అవే ఆమె మొత్తం గుర్తింపుగా మారకూడదని అన్నారు.

### కూతురు.. భార్య.. తల్లి మాత్రమే కాదు

మహిళలను తరచుగా కూతురు, భార్య, తల్లి అనే మూడు పాత్రలతోనే గుర్తిస్తున్నారని రాహుల్ గాంధీ విమర్శించారు. ఈ మూడు బంధాల్లో తప్పేమీ లేదని చెబుతూనే, మహిళకు అవే ఏకైక గుర్తింపులు కాదని స్పష్టం చేశారు. ప్రతి మహిళ తనకంటూ వృత్తి, ఆసక్తులు, లక్ష్యాలు కలిగి ఉండవచ్చని అన్నారు. ఆమె ప్రొఫెషనల్ కావచ్చు, క్రీడాకారిణి కావచ్చు, వ్యాపారవేత్త కావచ్చు, నాయకురాలు కావచ్చు, తనకు నచ్చిన రంగంలో ముందుకు వెళ్లవచ్చని పేర్కొన్నారు. మహిళ గుర్తింపు ఒక పురుషుడితో ఉన్న సంబంధం ఆధారంగా నిర్ణయించకూడదన్నారు రాహుల్. తండ్రి, సోదరుడు, భర్త, కొడుకుతో బంధాలు ఉండొచ్చు కానీ ఆ బంధాలు ఆమె స్వేచ్ఛను నిర్ణయించకూడదని అన్నారు.

### స్వేచ్ఛే మహిళల అసలైన శక్తి

మహిళల స్వాతంత్ర్యంపై మాట్లాడిన రాహుల్ గాంధీ మనుస్మృతిని కూడా ప్రస్తావించారు. జీవితంలోని వివిధ దశల్లో మహిళ తండ్రి, భర్త, కుమారుడి ఆధీనంలో ఉండాలనే భావనను ఆయన విమర్శించారు. "మహిళలు స్వతంత్రంగా నిలబడాలి.. తమపై తాము నమ్మకం పెట్టుకోవాలి" అని పిలుపునిచ్చారు. మహిళల ఆర్థిక, సామాజిక స్వాతంత్ర్యానికి కాంగ్రెస్ పలు ప్రతిపాదనలు ప్రకటించిన విషయాన్ని కూడా ప్రస్తావించారు. 18 నుంచి 59 ఏళ్ల మహిళలకు నెలకు రూ.2,000 ఆర్థిక సాయం, మహిళలపై హింసకు కఠిన చట్టాలు, ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, 24 గంటల హెల్ప్‌లైన్, ఉచిత ప్రజా రవాణా వంటి హామీలు ఉన్నాయి. మహిళా వ్యాపారాల కోసం రూ.5,000 కోట్ల ప్రత్యేక నిధి, రూ.5 లక్షల వరకు వడ్డీలేని రుణాలు అందిస్తామని కాంగ్రెస్ ప్రతిపాదించింది. పుదుచ్చేరిలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని కూడా రాహుల్ హామీ ఇచ్చారు.

# ఛాత్రోన్ కీ గూంజ్' కాదు పైసే కీ గూంజ్

## పైసలిచ్చి తెచ్చుకుంటున్నారు.. రాహుల్ సభ మనీ షో అంటూ విమర్శలు



**పు**ణెలో రాహుల్ గాంధీ నిర్వహించిన 'ఛాత్రోన్ కీ గూంజ్' కార్యక్రమం చుట్టూ రాజకీయ దుమారం రేగుతోంది. కాంగ్రెస్ సభకు జనాన్ని సమీకరించేందుకు సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లకు డబ్బులు చెల్లించిందని బీజేపీ ఆరోపించింది. బీజేపీ మహారాష్ట్ర అధికార ప్రతినిధి నవనాథ్ బన్ మాట్లాడుతూ.. ఒక్కో ఇన్‌ఫ్లూయెన్సర్‌కు రూ.30 వేల నుంచి రూ.35 వేల వరకు చెల్లించేందుకు ఆఫర్లు ఇచ్చిన వీడియోలు బయటకు వచ్చాయని పేర్కొన్నారు. ప్రయాణ ఖర్చులు భరించడంతో పాటు కార్యక్రమాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయడానికి ఈ మొత్తాలు ఇస్తున్నారని ఆరోపించారు. సుమారు 3 వేల మందికి ఇలాంటి చెల్లింపులు జరిగితే రూ.9 కోట్ల నుంచి రూ.10 కోట్ల వరకు ఖర్చు అవుతుందని బీజేపీ లెక్కలు చెప్పింది. అందుకే కార్యక్రమాన్ని 'ఛాత్రోన్ కీ గూంజ్' కాకుండా 'పైసే కీ గూంజ్'గా బీజేపీ అభివర్ణించింది.

### డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్న

ఈ నిధులకు మూలం ఏమిటో తేల్చేందుకు సమగ్ర దర్యాప్తు జరపాలని బీజేపీ డిమాండ్ చేసింది. డబ్బు ఎవరి నుంచి వచ్చింది.. ఎవరి ద్వారా పంపిణీ చేశారు.. అధికారిక ఖాతాల్లో ఈ మొత్తాల వివరాలు ఉన్నాయా అనే ప్రశ్నలను బీజేపీ నేతలు లేవనెత్తారు. విదేశీ నిధులతో సంబంధం ఉందా, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో కాంట్రాక్టులు, కమీషన్లు లేదా ఇతర ఆర్థిక లావాదేవీల ద్వారా నిధులు మళ్లించారా అనే అంశాలపైనా విచారణ జరగాలని కోరారు. బీజేపీ నేత కేశవ్ ఉపాధ్యాయ్.. విద్యార్థుల సమస్యల పేరుతో రాహుల్ గాంధీ రాజకీయ వేదికను ఏర్పాటు చేస్తున్నారని విమర్శించారు. రాహుల్‌కు కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై స్పష్టమైన రాజకీయ అంశం లేదని ఆరోపించారు.

### యువత మద్దతుపైనే అసలు పోరా?

**బీ**జేపీ ఆరోపణలపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ నేత సచిన్ సావంత్.. రాహుల్ గాంధీకి యువత, ముఖ్యంగా జెన్‌జీ నుంచి పెరుగుతున్న మద్దతును చూసే బీజేపీ భయపడుతోందని ఆరోపించారు. పుణె కార్యక్రమానికి ప్రభుత్వం పలు ఆంక్షలు విధించిందని, విద్యార్థులను అడ్డుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఎన్‌సీపీ (ఎస్పీ) నేత మహేశ్ తపాసే కూడా బీజేపీపై మండిపడ్డారు. విద్యార్థులు, యువత సమస్యలపై చర్చించేందుకు నిర్వహించే కార్యక్రమాన్ని చూసి బీజేపీ ఎందుకు ఆందోళన చెందుతోందని ప్రశ్నించారు.

# జడ్జి కావాలంటే...! ఏడాది ప్రాక్టీస్ చాలు

### సుప్రీంకోర్టు కీలక నిర్ణయం



**సి**విల్ జడ్జి నియామకానికి సంబంధించి సుప్రీంకోర్టు కీలక మార్పు చేసింది. 2025 మేలో ఇచ్చిన తీర్పులో నిర్దేశించిన మూడేళ్ల న్యాయవాద అనుభవాన్ని ఒక సంవత్సరానికి తగ్గించింది. శుక్రవారం ఇచ్చిన 2:1 మెజారిటీ తీర్పులో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఏజీ మసీహ్ ఈ నిర్ణయం వెల్లడించారు. ఏడాది న్యాయవాద ప్రాక్టీస్ పూర్తి చేసిన అభ్యర్థులు ఎంపికైతే వెంటనే రెగ్యులర్ జడ్జీలుగా కాకుండా రెండేళ్ల శిక్షణ వ్యవస్థలోకి వెళ్తారు. తొలుత ఏడాది రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీలో శిక్షణ, తరువాత ఏడాది సీనియర్ న్యాయాధికారులు, హైకోర్టు జడ్జీల వద్ద లా క్లర్క్‌షిప్ చేయాలి.

### ట్రాన్సిషన్ అభ్యర్థులకు వెసులుబాటు

2025 మే తీర్పు తరువాత రివ్యూ పిటిషన్లు పెండింగ్‌లో ఉన్న సమయంలో సివిల్ జడ్జి పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థులకు సుప్రీం కోర్టు ప్రత్యేక వెసులుబాటు కల్పించింది. ఆ కాలంలో దరఖాస్తు చేసిన వారికి ఏడాది ప్రాక్టీస్ పూర్తయినట్టుగా పరిగణిస్తారు. ప్రాక్టీస్ సర్టిఫికెట్ సమర్పించాల్సిన అవసరం ఉండదు. పరీక్షల్లో అర్హత సాధించిన వారు ట్రైనీ జ్యుడీషియల్ ఆఫీసర్లుగా నియమితులై ఒక సంవత్సరం అకాడమీ శిక్షణ పొందుతారు. తరువాత ఆరు నెలలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ లేదా డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి వద్ద, మరో ఆరు నెలలు సంబంధిత హైకోర్టు సిట్టింగ్ జడ్జి వద్ద శిక్షణ పొందుతారు. ఈ విధానం 2027 మార్చి 31 వరకు అమల్లో ఉంటుంది.

### 2027 నుంచి కొత్త నిబంధన

2027 ఏప్రిల్ 1 నుంచి ఏడాది న్యాయవాద ప్రాక్టీస్ తప్పనిసరిగా అమల్లోకి వస్తుంది. అభ్యర్థి కోర్టు విచారణల్లో వాస్తవంగా పాల్గొన్నట్లు నిరూపించే 'ప్రాక్టీస్ ప్రూఫ్ సర్టిఫికెట్' సమర్పించాలి. కనీసం పదేళ్ల అనుభవం ఉన్న సీనియర్ న్యాయవాదితో కలిసి కోర్టు వ్యవహారాల్లో పాల్గొన్న రికార్డుల ఆధారంగా ఈ సర్టిఫికెట్ ఇవ్వనున్నారు. ఎంపికైన అభ్యర్థులు రెండేళ్ల శిక్షణ, లా క్లర్క్‌షిప్ పూర్తిచేసిన తరువాతే రెగ్యులర్ జ్యుడీషియల్ ఆఫీసర్లుగా నియమితులవుతారు. ఈ విధానం ఐదేళ్ల పాటు అమలులో ఉండి తర్వాత దాని ఫలితాలను సమీక్షించనున్నారు. అయితే జస్టిస్ వినోద్ చంద్రన్ మెజారిటీ నిర్ణయంతో విభేదించారు. న్యాయ విద్య పూర్తిచేసిన యువతకు కోర్టు అనుభవం తప్పనిసరని, న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టే ముందు కక్షదారు సమస్యలను అర్థం చేసుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# హర్మూజ్‌లో 'డార్క్' ట్యాంకర్ల ఆట



### చమురు రవాణాకు కొత్త వ్యూహం

**ఇ**రాన్ యుద్ధ పరిస్థితులతో హర్మూజ్ జలసంధిలో చమురు రవాణా ప్రమాదకరంగా మారింది. దీంతో సౌదీ అరేబియా, కువైట్, ఖతార్, యూఏఈ వంటి దేశాలకు చెందిన కొన్ని ట్యాంకర్లు ఏఐఎస్ ట్రాన్స్‌పాండర్లను ఆపేసి 'డార్క్ ట్రాన్సిట్' ద్వారా ముందుకు సాగుతున్నాయి. నౌకల కదలికలు ట్రాకింగ్ వ్యవస్థలకు కనిపించకుండా చమురును గల్ఫ్ నుంచి బయటకు తీసుకెళ్లి, గల్ఫ్ ఆఫ్ ఒమన్ ప్రాంతంలో మరో నౌకకు బదిలీ చేస్తున్నారు. ఈ విధానం వల్ల సరఫరా పూర్తిగా నిలిచిపోకుండా కొనసాగుతోంది.

### సరఫరా కొనసాగితే ధరలపై ప్రభావం

హర్మూజ్ ద్వారా రోజుకు 80 లక్షల నుంచి 90 లక్షల బ్యారెళ్ల చమురు తరలుతున్నట్లు అంచనాలు ఉన్నాయి. అంటే ప్రపంచ చమురు మార్కెట్‌కు కీలకమైన సరఫరా ఇంకా కొనసాగుతున్నట్టే. అందుకే యుద్ధం మొదట్లో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 103.90 డాలర్లకు చేరినా, తర్వాత 100 డాలర్ల దిగువకు వచ్చింది. హర్మూజ్ పూర్తిగా మూసుకుపోలేదన్న సంకేతం మార్కెట్‌కు కొంత ఊరటనిస్తోంది. సరఫరా కొనసాగినంతకాలం చమురు ధరల్లో భారీగా ఎగిసే ఒత్తిడి కొంత తగ్గే అవకాశం ఉంది.

### ప్రత్యామ్నాయ మార్గాలు

హర్మూజ్‌పై ఆధారపడటాన్ని తగ్గించేందుకు సౌదీ అరేబియా పైప్‌లైన్ ద్వారా ఎర్ర సముద్రంలోని యాన్‌బు పోర్టుకు రోజుకు సుమారు 50 లక్షల బ్యారెళ్ల చమురును తరలిస్తోంది. ఇతర దేశాలు కూడా ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగిస్తున్నాయి. బ్రెజిల్, గయానా, వెనిజులా అదనపు ఉత్పత్తిని మార్కెట్‌లోకి తెస్తున్నాయి. అమెరికా కూడా సరఫరాను పెంచుతోంది. దీంతో హర్మూజ్‌లో సమస్యలు ఉన్నా ప్రపంచ మార్కెట్‌లో కొంత ప్రత్యామ్నాయ సరఫరా అందుబాటులో ఉంటోంది. ప్రస్తుతం డార్క్ ట్యాంకర్ల కదలికలు చమురు సరఫరాను కొనసాగించడంలో సహాయపడుతున్నాయి. కానీ ఇది పూర్తిగా సురక్షితమైన మార్గం కాదు. ట్రాన్స్ పాండర్ ఆపేసినా రాడార్ ద్వారా నౌకలను గుర్తించే అవకాశం ఉంటుంది. హర్మూజ్‌లో దాడులు పెరిగి ట్యాంకర్ల రాకపోకలు పూర్తిగా ఆగిపోతే మాత్రం పరిస్థితి ఒక్కసారిగా మారుతుంది. అప్పుడు క్రూడ్ ధరలు భారీగా పెరిగి పెట్రోల్, డీజిల్ ధరలపై కూడా ఒత్తిడి పెరగొచ్చు. అంటే ప్రస్తుతానికి డార్క్ ట్రాన్సిట్ ధరల పెరుగుదలను అడ్డుకుంటోంది. కానీ హర్మూజ్ పూర్తిగా మూసుకుపోతే మాత్రం పెట్రో ధరలకు పెద్ద షాక్ తప్పకపోవచ్చు.

# బంగ్లాదేశ్ అధ్యక్షుడిగా ఫ్రఖుల్

## 23వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం

**బం**గ్లాదేశ్‌లో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. బీఎన్‌పీ సీనియర్ నేత మిర్జా ఫఖ్రుల్ ఇస్లాం ఆలంగీర్ దేశ 23వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఢాకాలోని బంగభవన్ దర్బార్ హాల్‌లో పార్లమెంట్ యాక్టింగ్ స్పీకర్ కైసర్ కమాల్ ఆయనతో ప్రమాణం చేయించారు. ప్రధానమంత్రి తారిఖ్ రహ్మాన్, ప్రతిపక్ష నేత షఫీకుర్ రహ్మాన్, మాజీ చీఫ్ అడ్వైజర్ మహ్మద్ యూనస్, కేబినెట్ మంత్రులు, సైన్యాధికారులు, ఇతర ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు. 78 ఏళ్ల ఆలంగీర్ అధ్యక్ష పదవి చేపట్టిన వెంటనే కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఐదుగురు మంత్రులతో ప్రమాణం చేయించారు. దీంతో బంగ్లాదేశ్ కేబినెట్‌లో ప్రధాని సహా సభ్యుల సంఖ్య 55కు చేరింది. అధ్యక్ష పదవికి జరిగిన ఎన్నిక బంగ్లాదేశ్ రాజకీయ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచింది. 35 ఏళ్ల తర్వాత తొలిసారిగా అధ్యక్ష ఎన్నిక పోటీతో జరిగింది. గురువారం జరిగిన ఎన్నికలో బీఎన్‌పీ అభ్యర్థి ఆలంగీర్‌కు 255 ఓట్లు రాగా, జమాతే ఇస్లామీ నేతృత్వంలోని 11 పార్టీల ప్రతిపక్ష కూటమి అభ్యర్థి రిటైర్డ్ కల్నల్ ఒలీ అహ్మద్‌కు 88 ఓట్లు వచ్చాయి. గత నెల ఆరోగ్య కారణాలతో మహ్మద్ షహాబుద్దీన్ అధ్యక్ష పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమైంది. రాజ్యాంగం ప్రకారం 90 రోజుల్లో కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవాల్సి ఉండటంతో ఈ ప్రక్రియ పూర్తయింది. ప్రమాణానికి ముందు ఆలంగీర్ బీఎన్‌పీ వ్యవస్థాపకుడు జియావుర్ రహ్మాన్, మాజీ ప్రధాని ఖలేదా జియా సమాధులను సందర్శించి ప్రార్థనలు చేశారు. బంగ్లాదేశ్ పార్లమెంటరీ వ్యవస్థలో అధ్యక్ష పదవి ప్రధానంగా ప్రతీకాత్మకమైనదే. అయితే ప్రధానమంత్రిని, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని నియమించడం వంటి రాజ్యాంగపరమైన అధికారాలు అధ్యక్షుడికి ఉన్నాయి. సాయుధ దళాలకు సుప్రీం కమాండర్‌గా ఉన్నా, సాధారణ పరిస్థితుల్లో ఆ అధికారాలు ప్రధానమంత్రి సలహా మేరకు అమలవుతాయి. ఇటీవల కేర్‌టేకర్ ప్రభుత్వ వ్యవస్థను తిరిగి ప్రవేశపెట్టడంతో అధ్యక్ష పదవికి భవిష్యత్తులో మరింత ప్రాధాన్యం రావచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# న్యాయమే ఆర్థిక వృద్ధికి పునాది

## 'న్యాయ-నామిక్స్'పై సీజేఐ వ్యాఖ్యలు

**భా**రత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ న్యాయవ్యవస్థకు ఆర్థికాభివృద్ధికి ఉన్న సంబంధాన్ని వివరించారు. శనివారం బార్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నిర్వహించిన 11వ బ్రిక్స్ లీగల్ ఫోరమ్‌లో 'న్యాయ-నామిక్స్' అనే కొత్త భావనను ప్రస్తావించారు. చట్టబద్ధ పాలన, ఆర్థిక వ్యవస్థ పరస్పరం విడదీయరానివని చెప్పారు. దేశ ఆర్థికాభివృద్ధి మొదలైన తర్వాత సంస్థలు అవసరం కాదని, ఆర్థిక వృద్ధికి బలమైన సంస్థలే పునాది అని సీజేఐ స్పష్టం చేశారు. న్యాయవ్యవస్థ ప్రజల్లో నమ్మకాన్ని పెంచడంతో పాటు చట్టాల అమ లులో స్థిరత్వం, ముందుగా అంచనా వేయ గల పరిస్థితులను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

### న్యాయవ్యవస్థపై నమ్మకమే పెట్టుబడులకు బలం

జస్టిస్ సూర్యకాంత్ ప్రకారం న్యాయవ్యవస్థలో నమ్మకం, అంచనా వేయగల స్థిరత్వం, వ్యవస్థలో భద్రత ఉంటే ఆర్థిక కార్యకలాపాలు వేగంగా ముందుకు సాగుతాయి. కోర్టులు చట్టాన్ని స్థిరంగా, ఒకే విధంగా అర్థం చేసుకోవడం వల్ల వ్యాపార నిర్ణయాల్లో అనిశ్చితి తగ్గుతుందని చెప్పారు. న్యాయ ప్రక్రియపై విశ్వాసం పెరిగితే ప్రతి లావాదేవీకి సంబంధించిన ఖర్చులు కూడా తగ్గుతాయని వివరించారు. దీనివల్ల మార్కెట్‌లో సమాన అవకాశాలు ఏర్పడి ఆర్థిక వృద్ధికి మార్గం సుగమమవుతుందని అన్నారు. చట్టం ఎలా అమలవుతుందో స్పష్టంగా ఉంటే పెట్టుబడిదారులకు దేశంపై విశ్వాసం పెరుగుతుందని సీజేఐ పేర్కొన్నారు.



### బలమైన కోర్టు.. బలమైన ఆర్థిక వ్యవస్థ

"చట్టబద్ధ పాలన, ఆర్థిక పరిస్థితుల మధ్య ఉన్న సంబంధాన్ని 'న్యాయ-నామిక్స్'గా చెప్పవచ్చు" అని సీజేఐ వివరించారు. న్యాయవ్యవస్థ కేవలం వివాదాలను పరిష్కరించే వేదికగా కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థకు విశ్వసనీయతను అందించే కీలక సంస్థగా పనిచేయాలని సూచించారు. కోర్టుల తీర్పుల్లో స్థిరత్వం ఉంటే వ్యాపార సంస్థలు భవిష్యత్తు నిర్ణయాలను ధైర్యంగా తీసుకోగలవని చెప్పారు. ప్రపంచ దేశాలు ఒక దేశంలో పెట్టుబడులు పెట్టే సమయంలో అక్కడి న్యాయవ్యవస్థపై ఉన్న నమ్మకాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటాయని అన్నారు. "కోర్టు తన మాటను నిలబెట్టుకుంటే, ప్రపంచం ఆ దేశంలో పెట్టుబడి పెట్టేందుకు సిద్ధమవుతుంది" అనే సందేశంతో జస్టిస్ సూర్యకాంత్ తన ప్రసంగాన్ని ముగించారు.

# జడ్జీలు దేవుళ్లు కారు

## తీర్పులు తప్పొచ్చు

## జడ్జిమెంట్ కంటే న్యాయమే ముఖ్యం



**సు**ప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజయ్ కరోల్ తన వీడ్కోలు ప్రసంగంలో కీలక వ్యాఖ్యలు చేశారు. "న్యాయమూర్తులు దేవుళ్లు కారు.. ప్రతి తీర్పు సరైనదే అవుతుందని చెప్పలేం" అని స్పష్టం చేశారు. న్యాయమూర్తి బాధ్యత కేవలం చట్టాన్ని సరిగ్గా వర్తింపజేయడం కాదని, న్యాయం జరిగేలా చూడటమే అసలు లక్ష్యమని చెప్పారు. కోర్టుకు వచ్చే వ్యక్తిని కేవలం పిటిషనర్‌గా చూడకుండా, అతని వెనుక ఉన్న మనిషిని అర్థం చేసుకోవాలని సూచించారు. న్యాయ ప్రక్రియకు వినయం, బాధ్యత, నిజాయితీ చాలా అవసరమని జస్టిస్ కరోల్ పేర్కొన్నారు.

### కేసు వెనుక మనిషిని చూడాలి

దాదాపు 40 ఏళ్ల న్యాయ ప్రయాణాన్ని గుర్తుచేసుకున్న జస్టిస్ కరోల్.. 19 ఏళ్ల పాటు న్యాయమూర్తిగా పనిచేసిన అనుభవాలను గుర్తు చేసుకున్నారు. కోర్టులో వినిపించే వాదనలతో పాటు వినిపించని మాటలను కూడా న్యాయమూర్తులు అర్థం చేసుకోవాలని అన్నారు. ఒక పిటిషన్‌లో కేసు వాస్తవాలు మాత్రమే కనిపిస్తాయని, ఆ వ్యక్తి ఇప్పటికే ఏం కోల్పోయాడు.. కోర్టు నుంచి ఏం ఆశిస్తున్నాడో ప్రతి పత్రం చెప్పలేదని వివరించారు. 1996లో తొలిసారి సుప్రీంకోర్టు కోర్టు నంబర్-1లోకి వెళ్లినప్పుడు బెంచ్ దాదాపు ఆరు అడుగుల ఎత్తులో కనిపించిందని గుర్తుచేసుకున్నారు. అయితే ఆ ఎత్తు అధికారానికి గుర్తు కాదని, బాధ్యతకు ప్రతీకగా భావించానని చెప్పారు.

### సాధారణ పౌరుడే అత్యున్నత స్థానం

సుప్రీంకోర్టు గొప్పతనం భవనం, బెంచ్ లేదా అధికారంలో లేదని.. న్యాయం కోసం తలుపు తట్టే సాధారణ పౌరుడి నమ్మకంలో ఉందని జస్టిస్ కరోల్ అన్నారు. కోర్టుకు చేరుకోలేని పేదలు, న్యాయం ఖరీదైనదిగా భావించే ప్రజలను కూడా వ్యవస్థ గుర్తుంచుకోవాలని సూచించారు. రాజ్యాంగం జీవించే పత్రం మాత్రమే కాదని, దాన్ని మన రోజువారీ ప్రవర్తనలో ఆచరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. న్యాయమూర్తి అంటే కేవలం నల్ల కోటు ధరించిన వ్యక్తి కాదని, అధికారాన్ని ఉపయోగించే ప్రతి ఒక్కరూ తమ నిర్ణయాల్లో న్యాయాన్ని పాటించాలని అన్నారు. చివరగా సుప్రీం కోర్టు న్యాయమూర్తి హోదా నుంచి తప్పుకుని "సాధారణ పౌరుడు అనే అత్యంత గౌరవమైన స్థానానికి తిరిగి వెళ్తున్నాను" అంటూ భావోద్వేగంగా వీడ్కోలు పలికారు. ఆయన 2023 ఫిబ్రవరి 6న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించారు.

# చాట్‌జీపీటీతో డాక్టర్ అవ్వొద్దు

## సమస్య కంటే వ్యాధి నిర్ధారణే ముఖ్యం

## ఇంటర్నెట్ డయాగ్నసిస్‌పై రాజ్‌నాథ్ చురక



**ఇం**టర్నెట్ సెర్చ్‌లు, చాట్‌జీపీటీ ఆధారంగా సొంతంగా వ్యాధులను నిర్ధారించుకునే ధోరణి పెరుగుతోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. నోయిడాలో మహాజన్ ఇమేజింగ్ అండ్ ల్యాబ్స్ ఇంటిగ్రేటెడ్ డయాగ్నస్టిక్స్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్యం గురించి ప్రజల్లో అవగాహన పెరగడం మంచిదేనని, అయితే ఇంటర్నెట్‌లో లక్షణాలను వెతికి వెంటనే ఒక వ్యాధికి వచ్చేయడం సమస్యగా మారుతోందన్నారు. స్వల్పంగా ఛాతిలో నొప్పి వచ్చిన వ్యక్తి ఇంటర్నెట్‌లో సెర్చ్ చేసి తీవ్రమైన గుండె వ్యాధి ఉందని భయపడవచ్చని, వాస్తవానికి ఆందోళన, కండరాల సమస్యలు వంటి సాధారణ కారణాలు కూడా ఉండొచ్చని వివరించారు.

### 'ధక్ ధక్' అంటే ఏంటి డాక్టర్?

ఇంటర్నెట్ పరిశోధనతో డాక్టర్ దగ్గరకు వచ్చే కొందరు తమ లక్షణాలు చెప్పడం కంటే తామే నిర్ధారించుకున్న వ్యాధి పేరును వైద్యుడికి చెబుతున్నారని రాజ్‌నాథ్ అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోగులు తమ సమస్యలను స్థానిక పదాలతో వివరించడం వల్ల కూడా వైద్యులకు సవాళ్లు ఎదురవుతాయని చెప్పారు. దీనికి ఉదాహరణగా ఓ వ్యక్తి ఛాతిలో 'ధక్ ధక్'గా ఉందని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. వైద్య విద్యలో 'ధక్ ధక్' అనే లక్షణం ఉండదని చమత్కరించారు. ఇంటర్నెట్‌లో లక్షణాలు చదివి తనకు క్లాస్ట్రోఫోబియా ఉందని భావించిన మరో వ్యక్తి ఎంఆర్ఐ పరీక్షకు వెంటనే అంగీకరించాడని చెప్పారు. నిజంగా క్లాస్ట్రోఫోబియా ఉంటే ఎంఆర్ఐకి అంగీకరించేవాడా అని డాక్టర్ ప్రశ్నించారని తెలిపారు.

### టెక్నాలజీకి మానవత్వం తోడవాలి

ఆధునిక వైద్య పరికరాలు శరీరంలో ఏం జరుగుతుందో తెలుసుకోవడంలో ఎంతో సహాయపడుతున్నా, రోగి మనసులోని భయం, ఆందోళన, ఆశను అర్థం చేసుకునే యంత్రం ఇంకా లేదని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. టెక్నాలజీతో పాటు వైద్యుల అనుభవం, సున్నితత్వం, మానవత్వం కూడా అవసరమని స్పష్టం చేశారు. ఏఐ, డిజిటల్ డయాగ్నస్టిక్స్ విస్తరిస్తున్న నేపథ్యంలో రోగుల ఆరోగ్య సమాచారం అత్యంత సున్నితమైనదని, దాని గోప్యతను కాపాడటం వైద్య రంగం బాధ్యత అని చెప్పారు. అనవసర పరీక్షలు, తప్పుడు నివేదికలు, తప్పు నిర్ధారణలకు తావులేకుండా రోగి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. వైద్య సేవలు పొందే వ్యక్తిని కేవలం ఒక నంబర్‌గా కాకుండా నమ్మకం, భయంతో వచ్చిన మనిషిగా చూడాలని సూచించారు.

రాజ్య సంస్కరణ
ఆదివారం, 23.08.2026, మేడ్చల్ మల్కాజిగిరి

## అంగన్వాడీలకు జ్ఞాన జ్యోతి శిక్షణ



- నైపుణ్యాల పెంపుతో నాణ్యమైన విద్య
- ఐసీడీఎస్ సీడీపీఓ పూర్ణిమ వెల్లడి

జగ్గంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం మూడో దశ కొనసాగుతోంది. ఆగస్టు 22 నుంచి 25 వరకు జరిగే శిక్షణను జిల్లా విద్యాశాఖాధికారి రమేష్ సందర్శించి కార్యకర్తలతో మాట్లాడారు. శిక్షణలోని అంశాలు, బోధనా పద్ధతులను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వనరుల వ్యక్తులు, ఉపాధ్యాయులు, పర్యవేక్షకురాలు అమ్మాజీ, అధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్‌తో ప్రజలకు మేలు

- సమస్యలకు సత్వర పరిష్కారం
- ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వెల్లడి

ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామని, అనివార్య కారణాలతో ఈసారి శనివారం నిర్వహించామని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. రావులమ్మ నగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ప్రజలు పెన్షన్లు, హౌసింగ్ లోన్లు, ఇళ్ల స్థలాలపై వినతులు అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత విద్యుత్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని జ్యోతుల నెహ్రూ తెలిపారు.



## తాళ్లూరు లిఫ్ట్ పనులు శరవేగం



కాకినాడ జిల్లా గండేపల్లి మండలం తాళ్లూరు వద్ద 31 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు చేపట్టిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగంగా జరుగుతున్నాయని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తెలిపారు. రూ.52 కోట్ల వ్యయంతో జరుగుతున్న పనులను ఆయన శనివారం నాలుగోసారి పరిశీలించారు. గతంలో పాడైన సిమెంట్ పైపుల స్థానంలో నాణ్యమైన జిందాల్ ఐరన్ పైపులతో పనులు చేపడుతున్నామని చెప్పారు. వర్షాల వల్ల పనులకు ఆటంకం ఏర్పడుతున్నా నాణ్యతలో రాజీ పడటం లేదన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.




7లో..

# దొందూ.. దొందే..

## భ్రమరాక్షసుడు.. బ్రహ్మారాక్షసుడు

రాజకీయ వ్యవస్థను బయట నుంచి చూస్తే ఎన్నో పార్టీలు, ఎన్నో జెండాలు, ఎన్నో సిద్ధాంతాలు కనిపిస్తాయి. ఒకరు పేదల కోసం పోరాడుతున్నామని, ఇంకొకరు దేశాభివృద్ధి తమ చేతుల్లోనే ఉందని, మరొకరు యువత భవిష్యత్‌నే మార్చేస్తామని, రైతు కన్నీరుతుడుస్తామని... ఎడాపెడా వాగ్దానాలిచ్చేస్తారు. కానీ అధికార పీఠం దక్కిన వెంటనే.. అసలైన రాజకీయ రాక్షసుడు బయటకు వస్తాడు. అన్యాయం, అవినీతి, అక్రమాలే రాజ్యమేలుతాయి. ఓట్లు వేసిన ప్రజలు నిరాశాజీవులుగా మిగిలిపోతారు. మళ్లీ ఎన్నికల హడావుడి వాగ్దానాల హోరాహోరీ ఫలితంగా పార్టీ మారుతుంది. జెండా మారుతుంది. కొత్త ప్రభుత్వం వస్తుంది. కానీ సామాన్యుడి కష్టాల స్వరూపం మాత్రం రోజు రోజుకు రావణకాష్టంగా మారిపోతోంది. రాజకీయాల్లో ప్రచారానికి, ఆర్భాటాలకు విలువ పెరిగినప్పుడు ప్రజాస్వామ్యంపై విశ్వాసం సన్నగిల్లుతోంది. ఈ నేపథ్యంలో రాజకీయ వ్యవస్థను ఇద్దరు రాక్షసులే శాసిస్తారు. ఒకడు భ్రమరాక్షసుడు.. మరొకడు బ్రహ్మారాక్షసుడు. భ్రమరాక్షసుడు ప్రజలకు ఆశల ప్రపంచాన్ని చూపిస్తాడు. అభివృద్ధి, ఉద్యోగాలు, సంక్షేమం, మార్పు అంటూ భవిష్యత్ ఊహల చిత్రాన్ని గీస్తాడు. ఆ భ్రమలో నలిగిపోతున్న ప్రజలకు మరో బ్రహ్మారాక్షసుడు ఉన్నట్టుండి ఊడిపడి సామాన్యుడిని పీక్కుతినే ప్రణాళికలతో కొంపముంచుతాడు. పన్నులు, ధరలు, ఖర్చులు, అధికార యంత్రాంగం, రాజకీయ ఒత్తిళ్లు... ఇలా భారాలు ఒక్కొక్కటిగా ప్రజలపై పడతాయి. ఒకడు కలలు చూపించి నట్టేట్లో వదిలేస్తే.. ఇంకొకడు నట్టేట కొట్టుకుపోయేవాడిని వదలకుండా పీక్కుతింటాడు. ఇదే రాజకీయ వ్యవస్థపై పెరుగుతున్న అసహనానికి ప్రధాన కారణం. ఎన్నికలకు ముందు ఒక రూపం, ఎన్నికల తర్వాత విశ్వరూపం కనబర్చే నాయకుల వేర్వేరు కాదు.. ఎన్నికలకు ముందు భ్రమను కల్పిస్తాడు. పీఠమెక్కి పీక్కుతింటాడు. కానీ చివరికి బలయ్యేది మాత్రం ఒకడే..! అతడే ఓటరు..!

## విరాళాలపై ఎఫ్ఐఆర్ డిమాండ్

### ముగ్గురిపై కేసు పెట్టాలంటున్న న్యాయవాదులు



అయోధ్య రామ మందిర విరాళాల వ్యవహారం మరోసారి వివాదంగా మారింది. మాజీ శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, మాజీ ట్రస్టీ అనిల్ మిశ్రా, ఆలయ అధికారి గోపాల్ రావుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫైజాబాద్ బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. (వివరాలు 5లో..)




వివరాలు5లో..

# అవకతవకలు జరగలేదు

- 300 పిటిషన్లు వేసినా వెనక్కి తగ్గలేదు
- మెగా డీఎస్సీపై చంద్రబాబు కౌంటర్

మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు సుమారు 300 పిటిషన్లు దాఖలయ్యాయని సీఎం చంద్రబాబు అన్నారు. వాటన్నింటినీ ఎదుర్కొని ఉద్యోగ నియామకాలు చేపట్టిన తర్వాత ఏడాది గడిచాక ఆరోపణలు చేయడం సరికాదన్నారు. క్రీడా కోటాలో ఉద్యోగాలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారని, అవి కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగానే ఇచ్చామని స్పష్టం చేశారు. ఎక్కడో ఎవరో డబ్బులు అడిగారనే ఆరోపణలను మొత్తం డీఎస్సీ ప్రక్రియకు అంటగట్టే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. తప్పు చేసిన వ్యక్తులు చట్టం నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు.



### అనకాపల్లికి భారీ అభివృద్ధి హామీలు

అనకాపల్లి జిల్లా భవిష్యత్‌లో రాష్ట్రంలో నంబర్ వన్ జిల్లాగా తీర్చిదిద్దుతామని చంద్రబాబు తెలిపారు. ఆర్సెలార్ మిట్టల్, డేటా సెంటర్లు, పరిశ్రమలతో అనకాపల్లి కొత్త పారిశ్రామిక కేంద్రంగా మారుతోందన్నారు. ఏఎస్ఆర్ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త దిశ చూపుతుందని చెప్పారు. వచ్చే నెల మొదటి వారంలో గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకువస్తామని ప్రకటించారు. అన్ని డేటా సెంటర్లకు కలిపి 3.5 టీఎంసీల నీరు మాత్రమే అవసరమవుతుందని, పోలవరం నీటితో అనకాపల్లిలోని చెరువులను నింపుతామని తెలిపారు. క్వాంటం కంప్యూటింగ్‌ను రాష్ట్రానికి తీసుకురావడం గర్వకారణమన్నారు.

## డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలియదు



### వైఎస్ జగన్‌పై నారా లోకేశ్ విమర్శలు

విజయనగరంలో జరిగిన టీడీపీ నియోజకవర్గ కేడర్ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలియని వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి ఎలా అయ్యారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. 'గొడ్డలి పార్టీ' చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి అంటూ వైసీపీపై విమర్శలు గుప్పించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ శ్రేణులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు.
(వివరాలు 2లో..)

## డీఎస్సీపై సీబీఐ దర్యాప్తునకు వైసీపీ డిమాండ్

- సీబీఐ పేరు వింటేనే జడుసుకుంటున్నారు • చంద్రబాబు, లోకేశ్‌పై అరుణ్‌కుమార్ ఫైర్

డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ స్పష్టం చేశారు. సీబీఐ పేరు వింటే చంద్రబాబు, లోకేశ్‌లకు బీపీ పెరుగుతోందని విమర్శించారు. డీఎస్సీ అక్రమాలపై విచారణ అంటేనే వారు తట్టుకోలేకపోతున్నారని అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. స్పోర్ట్స్ కోటా పేరుతో పరీక్షలు రాయకుండానే కొందరికి ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. కొత్త జీవోల ద్వారా నిబంధనలు మార్చి తమ వారికి ఉద్యోగాలు ఇచ్చుకున్నారని, మెరిట్ లిస్టుల పేరుతో మరో మోసం చేశారని విమర్శించారు. (వివరాలు 5లో..)





## బంగ్లాదేశ్ అధ్యక్షుడిగా ఫఖ్రుల్

### 23వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం

బంగ్లాదేశ్‌లో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. బీఎన్‌పీ సీనియర్ నేత మిర్జా ఫఖ్రుల్ ఇస్లాం ఆలంగీర్ దేశ 23వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఢాకాలోని బంగభవన్ దర్బార్ హాల్‌లో పార్లమెంట్ యాక్టింగ్ స్పీకర్ కైసర్ కమాల్ ఆయనతో ప్రమాణం చేయించారు.



## బంగ్లా ప్రధాని భారత్ పర్యటనపై సస్పెన్స్

### తారిక్ పర్యటనపై కొనసాగుతున్న ఉత్కంఠ

బంగ్లాదేశ్ ప్రధాని తారిక్ రెహ్మాన్ భారత్ పర్యటనపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఆగస్టు 23, 24 తేదీల్లో ఆయన న్యూఢిల్లీకి వస్తారని ప్రచారం జరిగినా, ఇప్పటివరకు పర్యటనపై అధికారిక స్పష్టత రాలేదు. శుక్రవారం విదేశాంగ శాఖ సాధారణ మీడియా సమావేశంలో ఈ అంశంపై ప్రశ్నించగా, అధికార ప్రతినిధి రంధీర్ జైస్వాల్ తన వద్ద ఎలాంటి తాజా సమాచారం లేదని తెలిపారు. (5లో..)



## డీఎంకేలో భారీ ప్రక్షాళన

### స్టాలిన్ సంచలన నిర్ణయాలు

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఓటమి తర్వాత డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ పార్టీని పూర్తిగా పునర్వ్యవస్థీకరించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీ పదవులకు వయోపరిమితి, పదవీకాల పరిమితిని అమలు చేయాలని నిర్ణయించారు. పార్టీ ఓటమికి పలు కారణాలు ఉన్నా, పదవుల్లో ఉన్న నేతల పనితీరు కూడా ఒక కారణమని స్టాలిన్ బహిరంగంగా అంగీకరించారు. వ్యక్తిగత తప్పిదం జరిగినా 75 ఏళ్ల చరిత్ర ఉన్న పార్టీ నష్టపోతుందని ఆయన పేర్కొన్నారు. (వివరాలు 5లో..)



## ఇలా తింటే రోగాలు రానే రావు

### తినే ఆహారంలో ఇదే బెస్ట్ ఫుడ్

రోజూ ఏది పడితే అది తింటూ ఆరోగ్యంగా ఉంటామని అనుకోవడం పొరపాటు. ఫైబర్, ప్రోటీన్, కూరగాయలు, పండ్లు, మంచి కార్బొహైడ్రేట్లు ఆహారంలో బ్యాలెన్స్ చేసుకోవాలి. ఓట్స్, రాగి, జొన్నలు, పప్పులు, మొలకలు వంటి సహజ ఆహారాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. పండ్లను జ్యూస్‌గా కాకుండా పూర్తిగా తినడం మంచిది. ఫైబర్ పెంచినప్పుడు తగినంత నీరు తాగడం కూడా అవసరం. బిస్కెట్లు, ప్యాకెట్ స్నాక్స్, బేకరీ పదార్థాలు, స్వీట్లు, చక్కెర పానీయాలు, తరచూ వేయించిన ఆహారం రోజువారీ అలవాటుగా మారితే ప్రమాదం పెరుగుతుంది. అన్నం పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదు. దాని పరిమాణాన్ని నియంత్రిస్తూ పప్పు, కూరగాయలు, పెరుగు జోడించాలి. సహజ ఆహారాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఆహారంలో నిర్లక్ష్యం చిన్న సమస్యగా మొదలై దీర్ఘకాలంలో పెద్ద ఆరోగ్య సమస్యలకు దారితీయవచ్చు. 'రుచిగా ఉంది' అని కాకుండా 'ఆరోగ్యానికి మంచిదా?' అని ఆలోచించి తినాలి. ఆకలి తీర్చుకోవడం మాత్రమే కాదు.. శరీరానికి అవసరమైన పోషకాలు అందించడమే అసలైన ఆహార లక్ష్యం. ఈరోజు నుంచే ప్లేట్‌ను మార్చండి.. ఆరోగ్యాన్ని కాపాడుకోండి. తస్మాత్ జాగ్రత్త!



## పోలీస్ స్టేషన్లు కావు జేసీ స్టేషన్లని పెట్టుకోండి

### అక్రమాలపై పోలీసుల మౌనం

### తాడిపత్రిలో అరాచకాలన్న పెద్దారెడ్డి

తాడిపత్రి నియోజకవర్గంలో అక్రమ మద్యం, గంజాయి, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పోలీస్ స్టేషన్ల సమీపంలోనే ఇలాంటి వ్యవహారాలు జరుగుతున్నా పోలీసులు, ఉన్నతాధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. (5లో..)



## జేసీ వార్నింగ్.. మళ్లీ నిరసన తప్పదు

### నిందితులు బయటకు రావాల్సిందే

### గోవా మద్యం వ్యవహారంపై సీరియస్

తాడిపత్రికి గోవా మద్యం అక్రమంగా తరలిస్తున్న ఘటనపై టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. తాడిపత్రికి లారీల్లో గోవా మద్యం తరలిస్తున్నారన్న ఆరోపణలను సీరియస్‌గా తీసుకున్నానని తెలిపారు.
(వివరాలు52లో..)

## నిన్నటి ఓటమి నిప్పులా.. రేపటి పోరాటం పిడుగులా..

### 175 గడపల్లో జగన్ సమరశంఖం..!

రాష్ట్ర రాజకీయాల్లో వైఎస్సార్‌సీపీకి ఎదురైన ఘోర పరాజయం తర్వాత కూడా ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్న సంకేతాలు ఇస్తున్నారు. ఒకప్పుడు రోడ్డెక్కితే జనసందోహంతో ట్రాఫిక్ స్తంభించే స్థాయిలో జనాకర్షణ కలిగిన నేతగా ఎదిగిన జగన్.. 2024 ఎన్నికల్లో పార్టీని కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం చేయడం రాజకీయంగా సంచలనమే. అయితే ఓటమి తర్వాత కూడా వైఎస్సార్‌సీపీకి దాదాపు 40 శాతం ఓటు బ్యాంకు ఉండటం ఆ పార్టీకి ఉన్న అసలు బలం. అదే బలాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరిగి నిరూపించుకోవాలన్న లక్ష్యంతో జగన్ వ్యూహాలకు పదును పెడుతున్నట్లు కనిపిస్తోంది. అధికారం దూరమైనా.. పోరాటం మాత్రం ఆగదన్న సంకేతాన్ని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. (వివరాలు 5లో..)



## హార్మూజ్‌లో 'డార్క్' ట్యాంకర్ల ఆట



### చమురు రవాణాకు కొత్త వ్యూహం

ఇరాన్ యుద్ధ పరిస్థితులతో హార్మూజ్ జలసంధిలో చమురు రవాణా ప్రమాదకరంగా మారింది. దీంతో సౌదీ అరేబియా, కువైట్, ఖతార్, యూఏఈ వంటి దేశాలకు చెందిన కొన్ని ట్యాంకర్లు ఏఐఎస్ ట్రాన్స్‌పాండర్లను ఆపేసి 'డార్క్ ట్రాన్సిట్' ద్వారా ముందుకు సాగుతున్నాయి.



## చాట్‌జీపీటీతో డాక్టర్ అవ్వొద్దు

### సమస్య కంటే వ్యాధి నిర్ధారణే ముఖ్యం

### ఇంటర్నెట్ డయాగ్నసిస్‌పై రాజ్‌నాథ్ చురక

ఇంటర్నెట్ సెర్చ్‌లు, చాట్‌జీపీటీ ఆధారంగా సొంతంగా వ్యాధులను నిర్ధారించుకునే ధోరణి పెరుగుతోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. నోయిడాలో మహాజన్ ఇమేజింగ్ అండ్ ల్యాబ్స్ ఇంటిగ్రేటెడ్ డయాగ్నస్టిక్స్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్యం గురించి ప్రజల్లో అవగాహన పెరగడం మంచిదేనని, అయితే ఇంటర్నెట్‌లో లక్షణాలను వెతికి వెంటనే ఒక వ్యాధికి వచ్చేయడం సమస్యగా మారుతోందన్నారు. స్వల్పంగా ఛాతిలో నొప్పి వచ్చిన వ్యక్తి ఇంటర్నెట్‌లో సెర్చ్ చేసి తీవ్రమైన గుండె వ్యాధి ఉందని భయపడవచ్చని, వాస్తవానికి ఆందోళన, కండరాల సమస్యలు వంటి సాధారణ కారణాలు కూడా ఉండొచ్చని వివరించారు.

# అవకతవకలు జరగలేదు

## 300 పిటిషన్లు వేసినా వెనక్కి తగ్గలేదు

## మెగా డీఎస్సీపై చంద్రబాబు కౌంటర్



మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు సుమారు 300 పిటిషన్లు దాఖలయ్యాయని సీఎం చంద్రబాబు అన్నారు. వాటన్నింటినీ ఎదుర్కొని ఉద్యోగ నియామకాలు చేపట్టిన తర్వాత ఏడాది గడిచాక ఆరోపణలు చేయడం సరికాదన్నారు. క్రీడా కోటాలో ఉద్యోగాలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నిస్తున్నారని, అవి కేంద్ర ప్రభుత్వ విధానాలకు అనుగుణంగానే ఇచ్చామని స్పష్టం చేశారు. ఎక్కడో ఎవరో డబ్బులు అడిగారనే ఆరోపణలను మొత్తం డీఎస్సీ ప్రక్రియకు అంటగట్టే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. తప్పు చేసిన వ్యక్తులు చట్టం నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు.

### అనకాపల్లికి భారీ అభివృద్ధి హామీలు

అనకాపల్లి జిల్లా భవిష్యత్‌లో రాష్ట్రంలో నంబర్ వన్ జిల్లాగా తీర్చిదిద్దుతామని చంద్రబాబు తెలిపారు. ఆర్సెలార్ మిట్టల్, డేటా సెంటర్లు, పరిశ్రమలతో అనకాపల్లి కొత్త పారిశ్రామిక కేంద్రంగా మారుతోందన్నారు. ఏఎస్ఆర్ విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త దిశ చూపుతుందని చెప్పారు. వచ్చే నెల మొదటి వారంలో గోదావరి నీటిని అనకాపల్లికి తీసుకువస్తామని ప్రకటించారు. అన్ని డేటా సెంటర్లకు కలిపి 3.5 టీఎంసీల నీరు మాత్రమే అవసరమవుతుందని, పోలవరం నీటితో అనకాపల్లిలోని చెరువులను నింపుతామని తెలిపారు. క్వాంటం కంప్యూటింగ్‌ను రాష్ట్రానికి తీసుకురావడం గర్వకారణమన్నారు.

### ప్రతి గ్రామం జీరో వేస్ట్‌గా మారాలి

స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతి గ్రామాన్ని జీరో వేస్ట్ గ్రామంగా మార్చాలని సీఎం పిలుపునిచ్చారు. అలమండ కోడూరును స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దిన గ్రీన్ అంబాసిడర్లను, పారిశుద్ధ్య కార్మికులను సత్కరించారు. ఇళ్లు, రోడ్లు, కార్యాలయాలు, పాఠశాలలు, మార్కెట్లు పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. గత రెండేళ్లలో రాష్ట్రంలో 143 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను డిస్పోజ్ చేశామని చెప్పారు. చెత్త నుంచి గ్యాస్, ఎరువులు తయారు చేస్తున్నామని, స్వచ్ఛ రథాల ద్వారా వ్యర్థాలను సేకరించి ప్రజలకు నిత్యావసర సరుకులు అందిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచే చర్యలు చేపట్టామని తెలిపారు. రైవాడ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంతానికి సాగు, తాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు.








## డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలియదు

### వైఎస్ జగన్‌పై నారా లోకేశ్ విమర్శలు

విజయనగరంలో జరిగిన టీడీపీ నియోజకవర్గ కేడర్ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎస్సీకి, ఏపీపీఎస్సీకి తేడా తెలియని వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి ముఖ్యమంత్రి ఎలా అయ్యారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. 'గొడ్డలి పార్టీ' చెప్పేది ఒకటి.. చేసేది మరొకటి అంటూ వైసీపీపై విమర్శలు గుప్పించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో టీడీపీ శ్రేణులపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు.

### అక్రమ కేసులు రద్దు చేస్తాం

టీడీపీ కార్యకర్తలపై గతంలో ఎక్కడెక్కడ అక్రమ కేసులు నమోదు చేశారో వాటన్నింటినీ రద్దు చేస్తామని లోకేశ్ స్పష్టం చేశారు. మరోసారి అధికారంలోకి రావడానికి వైసీపీ ప్రయత్నిస్తోందని, ఆ ప్రయత్నాలను అడ్డుకునేందుకు టీడీపీ శ్రేణులు ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. 'రెడ్ బుక్ తన పని తాను చేసుకుపోతుంది' అని వ్యాఖ్యానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు.

### మూడు పర్యాయాలు అధికారమే లక్ష్యం

రాష్ట్రంలో అభివృద్ధి మరింత వేగంగా జరగాలంటే టీడీపీ మూడు పర్యాయాలు అధికారంలో ఉండాలని లోకేశ్ అన్నారు. కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. 2023--24లో 'భవిష్యత్ గ్యారంటీ' కార్యక్రమాన్ని విజయవంతం చేసి ఉత్తమ పనితీరు కనబరిచిన 100 మంది టీడీపీ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు అందజేశారు. పార్టీ కోసం కష్టపడుతున్న కార్యకర్తలను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా కేడర్‌లో మరింత ఉత్సాహం పెరుగుతుందని లోకేశ్ పేర్కొన్నారు.

## డీఎస్సీపై సీబీఐ దర్యాప్తునకు వైసీపీ డిమాండ్

### సీబీఐ పేరు వింటేనే జడుసుకుంటున్నారు

### చంద్రబాబు, లోకేశ్‌పై అరుణ్‌కుమార్ ఫైర్



డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ స్పష్టం చేశారు. సీబీఐ పేరు వింటే చంద్రబాబు, లోకేశ్‌లకు బీపీ పెరుగుతోందని విమర్శించారు. డీఎస్సీ అక్రమాలపై విచారణ అంటేనే వారు తట్టుకోలేకపోతున్నారని అన్నారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. స్పోర్ట్స్ కోటా పేరుతో పరీక్షలు రాయకుండానే కొందరికి ఉద్యోగాలు ఇచ్చారని ఆరోపించారు. కొత్త జీవోల ద్వారా నిబంధనలు మార్చి తమ వారికి ఉద్యోగాలు ఇచ్చుకున్నారని, మెరిట్ లిస్టుల పేరుతో మరో మోసం చేశారని విమర్శించారు.

### డీఎస్సీ, గ్రూప్-1పై విచారణ కోరిన వైసీపీ

డీఎస్సీ అక్రమాలను కప్పిపుచ్చేందుకే గ్రూప్-1 అంశాన్ని తెరపైకి తెచ్చారని అరుణ్‌కుమార్ ఆరోపించారు. గ్రూప్-1పై ఇప్పటికే సిట్ విచారణ జరిగిందని, ఆ విచారణలో తప్పులు బయటపడలేదని పేర్కొన్నారు. తర్వాత మరో సిట్ ఏర్పాటు చేసి తప్పులు ఎత్తిచూపే ప్రయత్నం చేశారని విమర్శించారు. డీఎస్సీ, గ్రూప్-1 రెండు అంశాలపైనా సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై శాసనమండలిలో చర్చకు రావాలని కోరితే చంద్రబాబు, లోకేశ్ వెనక్కి వెళ్లారని ఆరోపించారు. సీబీఐ విచారణకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. స్పోర్ట్స్‌లో పాల్గొనడమే అర్హతగా ఉద్యోగాలు ఇస్తే అలాంటి వారు విద్యార్థులకు ఏం బోధిస్తారని నిలదీశారు.

# పోలీస్ స్టేషన్లు కావు జేసీ స్టేషన్లని పెట్టుకోండి

### అక్రమాలపై పోలీసుల మౌనం

### తాడిపత్రిలో అరాచకాలన్నపెద్దారెడ్డి



తాడిపత్రి నియోజకవర్గంలో అక్రమ మద్యం, గంజాయి, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలు విచ్చలవిడిగా సాగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. పోలీస్ స్టేషన్ల సమీపంలోనే ఇలాంటి వ్యవహారాలు జరుగుతున్నా పోలీసులు, ఉన్నతాధికారులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. పోలీస్ స్టేషన్లకు 'జేసీ స్టేషన్లు' అని పేరు పెట్టండి అంటూ జేసీ కుటుంబాన్ని ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. గోవా లిక్కర్ అక్రమ సరఫరాపై వైఎస్సార్‌సీపీ నేతలతో కమిటీ వేయాలని జేసీ ప్రభాకర్‌రెడ్డి కోరుతున్నారని పేర్కొన్న పెద్దారెడ్డి.. వైఎస్సార్‌సీపీ నేతలతో ఎందుకు కమిటీ అని ప్రశ్నించారు. మంత్రులు పయ్యావుల కేశవ్, టీజీ భరత్‌లతో కమిటీ వేసి తాడిపత్రిలోని అక్రమ కార్యకలాపాలపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

### బెదిరింపులపై ఎస్పీకి ఫిర్యాదు

టీడీపీ ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి, ఆయన తండ్రి జేసీ ప్రభాకర్‌రెడ్డిపై పెద్దారెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. 24 మంది వైఎస్సార్‌సీపీ నేతలను అంతం చేస్తామని వారు హెచ్చరిస్తున్నారని ఆరోపించారు. ఈ విషయంపై ఎస్పీకి ఫిర్యాదు చేసినా స్పందన లేదని అన్నారు. తాడిపత్రిలో వివాహ వేడుకలకు హాజరుకావాలన్నా జేసీ అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. గోవా లిక్కర్ వ్యవహారంలో మార్ఫింగ్ ఫొటోలపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని నిలదీశారు. జేసీ వ్యవహారాలపై కలెక్టర్, ఎస్పీ మౌనం వహించడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని విమర్శించారు.

### కేసులపై కఠిన చర్యలు తప్పవు

జేసీ ట్రావెల్స్ చీటింగ్, క్రిమినల్ కేసులు ఉన్నాయని పెద్దారెడ్డి పేర్కొన్నారు. ఫోర్జరీ డాక్యుమెంట్లతో స్క్రాప్ వాహనాలను రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. తాడిపత్రిలో జరుగుతున్న పరిణామాలపై సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. జేసీకి వత్తాసు పలికిన వారిపై వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాడిపత్రిలో శాంతిభద్రతల పరిస్థితిపై ప్రభుత్వం, పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ మద్యం, గంజాయి, పేకాటపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పెద్దారెడ్డి కోరారు.



# జేసీ వార్నింగ్.. మళ్లీ నిరసన తప్పదు

### నిందితులు బయటకు రావాల్సిందే

### గోవా మద్యం వ్యవహారంపై సీరియస్

తాడిపత్రికి గోవా మద్యం అక్రమంగా తరలిస్తున్న ఘటనపై టీడీపీ నేత జేసీ ప్రభాకర్‌రెడ్డి తీవ్రంగా స్పందించారు. తాడిపత్రికి లారీల్లో గోవా మద్యం తరలిస్తున్నారన్న ఆరోపణలను సీరియస్‌గా తీసుకున్నానని తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి అసలు నిందితులను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే భారీగా గోవా మద్యం పట్టుబడిన నేపథ్యంలో దీని వెనుక ఉన్న వ్యక్తులు ఎవరు, ఎక్కడి నుంచి మద్యం వస్తోంది, తాడిపత్రిలో ఎవరికి సరఫరా చేయాలనుకున్నారు అనే విషయాలు వెలుగులోకి రావాలని అన్నారు.

### పోలీసుల హామీతో ధర్నా విరమణ

అక్రమ మద్యం కేసుపై పోలీస్‌స్టేషన్ ఎదుట ధర్నాకు దిగేందుకు సిద్ధమయ్యానని జేసీ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. అయితే కేసు ఇప్పటికే దర్యాప్తులో ఉందని, త్వరలోనే నిందితులను గుర్తించి బయటపెడతామని పోలీసులు హామీ ఇవ్వడంతో తాత్కాలికంగా నిరసనను విరమించుకున్నానన్నారు. దర్యాప్తు జరుగుతున్న సమయంలో పోలీసులను ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతోనే వెనక్కి తగ్గానని స్పష్టం చేశారు. కొద్దిరోజుల్లో విచారణ పూర్తి చేసి నిందితుల వివరాలను ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. మాట ఇచ్చిన మేరకు పోలీసులు చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ మద్యం రవాణా వెనుక ఉన్న నిందితుల వివరాలు వెల్లడించకపోతే తాను మళ్లీ నిరసనకు దిగుతానని జేసీ ప్రభాకర్‌రెడ్డి స్పష్టమైన హెచ్చరిక చేశారు. నిందితులను కాపాడే ప్రయత్నం జరిగితే ఊరుకునేది లేదన్నారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న లారీలో రహస్య బాక్సులలో దాదాపు 400 గోవా మద్యం సీసాలు ఉన్నట్లు సమాచారం. లారీకి ఏపీ, కర్ణాటక రాష్ట్రాలకు చెందిన వేర్వేరు నంబర్ ప్లేట్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు కొనసాగుతోంది.

# డీఎంకేలో భారీ ప్రక్షాళన

### స్టాలిన్ సంచలన నిర్ణయాలు

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఓటమి తర్వాత డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ పార్టీని పూర్తిగా పునర్వ్యవస్థీకరించే దిశగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పార్టీ పదవులకు వయోపరిమితి, పదవీకాల పరిమితిని అమలు చేయాలని నిర్ణయించారు. పార్టీ ఓటమికి పలు కారణాలు ఉన్నా, పదవుల్లో ఉన్న నేతల పనితీరు కూడా ఒక కారణమని స్టాలిన్ బహిరంగంగా అంగీకరించారు. వ్యక్తిగత తప్పిదం జరిగినా 75 ఏళ్ల చరిత్ర ఉన్న పార్టీ నష్టపోతుందని ఆయన పేర్కొన్నారు. యువత, మహిళల్లో పార్టీపై నమ్మకాన్ని తిరిగి పెంచడమే లక్ష్యంగా కొత్త ముఖాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. "డీఎంకే తిరిగి వస్తుంది.. గతానికి వడ్డీతో సహా సమాధానం ఇస్తుంది" అంటూ పార్టీని 'కమ్‌బ్యాక్ స్పెషలిస్ట్'గా అభివర్ణించారు. డీఎంకే 16వ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. బ్రాంచ్ కార్యదర్శుల వయసు 45 ఏళ్లకు మించకూడదు. గరిష్ఠంగా రెండు టర్మ్‌లు మాత్రమే పదవిలో ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో కొత్త బ్రాంచ్ స్థాయి వ్యవస్థను ఏర్పాటు చేయడంతో పాటు బ్రాంచ్ కార్యదర్శి పదవిని కూడా తీసుకురానున్నారు. తొలిదశలో చెన్నై, కోయంబత్తూరు, మదురై, తిరుచిరాపల్లి, సేలం నగరాల్లో ఈ విధానాన్ని అమలు చేసి తరువాత ఇతర కార్పొరేషన్లకు విస్తరించే అవకాశం ఉంది. జిల్లా కార్యదర్శుల విషయంలో 70 ఏళ్లలోపు వయసు, గరిష్ఠంగా మూడు టర్మ్‌ల పరిమితి విధించారు. పదవుల్లో కొత్త వారికి అవకాశం కల్పించడం ద్వారా పార్టీకి కొత్త ఉత్సాహం తీసుకురావాలని స్టాలిన్ భావిస్తున్నారు. డీఎంకేలో అతిపెద్ద మార్పుగా పార్టీ జిల్లాల సంఖ్యను 77 నుంచి 110కి పెంచేందుకు ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆమోదం తెలిపింది. సాధారణంగా ఒక్కో రెవెన్యూ జిల్లాలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాలు ఒక పార్టీ జిల్లాగా ఉండేలా పునర్వ్యవస్థీకరణ చేయనున్నారు. ఒక నియోజకవర్గం మాత్రమే మిగిలితే అదే రెవెన్యూ జిల్లాలోని మరో పార్టీ జిల్లాకు మూడో నియోజకవర్గంగా జత చేస్తారు. కొత్త 110 జిల్లాల పరిధిని స్టాలిన్ నిర్ణయించనున్నారు. కొత్త జిల్లాల ప్రకటన తర్వాత 15 రోజుల్లో యూనియన్, నగర, ఏరియా, టౌన్, వార్డు, బ్రాంచ్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. వచ్చే 100 ఏళ్లకు పార్టీని బలంగా నిలబెట్టడమే ఈ సంస్కరణల లక్ష్యమని స్టాలిన్ తెలిపారు.

# బంగ్లా ప్రధాని భారత్ పర్యటనపై సస్పెన్స్

### తారిక్ పర్యటనపై కొనసాగుతున్న ఉత్కంఠ

బంగ్లాదేశ్ ప్రధాని తారిక్ రెహ్మాన్ భారత్ పర్యటనపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఆగస్టు 23, 24 తేదీల్లో ఆయన న్యూఢిల్లీకి వస్తారని ప్రచారం జరిగినా, ఇప్పటివరకు పర్యటనపై అధికారిక స్పష్టత రాలేదు. శుక్రవారం విదేశాంగ శాఖ సాధారణ మీడియా సమావేశంలో ఈ అంశంపై ప్రశ్నించగా, అధికార ప్రతినిధి రంధీర్ జైస్వాల్ తన వద్ద ఎలాంటి తాజా సమాచారం లేదని తెలిపారు. సమాచారం వస్తే వెల్లడిస్తామని స్పష్టం చేశారు. దీంతో పర్యటన జరుగుతుందా? వాయిదా పడిందా? అనే సందేహాలు మరింత పెరిగాయి.

### రాష్ట్రపతి భవన్ నోటీసు వెనక్కి

ఇదే సమయంలో రాష్ట్రపతి భవన్ విడుదల చేసిన ఓ అధికారిక ప్రకటన ఈ వ్యవహారానికి మరింత ప్రాధాన్యం తెచ్చింది. శనివారం సాధారణంగా జరిగే చేంజ్ ఆఫ్ గార్డ్ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తొలుత ప్రకటన వెలువడింది. తారిక్ రెహ్మాన్‌కు స్వాగత కార్యక్రమం కోసం పూర్తి రిహార్సల్ నిర్వహించాల్సి ఉండటమే కారణమన్న సంకేతాలు వచ్చాయి. దీంతో ఆయన పర్యటన ఖరారైనట్టేనన్న అభిప్రాయం ఏర్పడింది. అయితే కొద్దిసేపటికే రాష్ట్రపతి భవన్ ఆ ప్రకటనను ఉపసంహరించుకుంది. తర్వాత విడుదల చేసిన తాజా ప్రకటనలో ముందటి నోటీసు చెల్లదని స్పష్టం చేసింది.



సాధారణంగా శనివారం ఉదయం జరిగే ఈ గార్డ్ మార్పు కార్యక్రమం ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే నిలిపివేస్తారు.

### దౌత్య సంబంధాల్లో కొత్త మలుపు

తారిక్ రెహ్మాన్ పర్యటనకు భారత్ ముందుగానే ఆహ్వానం పంపింది. ద్వైపాక్షిక చర్చలతో పాటు న్యూఢిల్లీలో జరిగే బ్రిక్స్ సదస్సు అవుట్‌రీచ్ సమావేశానికి ఆయన హాజరు కావాల్సి ఉంది. అయితే మాజీ బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా ఆగస్టు 5న న్యూఢిల్లీ నుంచి నిర్వహించిన వర్చువల్ మీడియా సమావేశం తర్వాత ఇరు దేశాల మధ్య దౌత్య ఉద్రిక్తతలు పెరిగాయి. హసీనాను తిరిగి అప్పగించాలని ఢాకా మరోసారి డిమాండ్ చేసింది. తారిక్ పర్యటన అంశాన్ని కూడా ఈ డిమాండ్‌తో అనుసంధానించినట్లు సమాచారం. అయితే హసీనా కార్యక్రమంతో భారత్‌కు సంబంధం లేదని న్యూఢిల్లీ స్పష్టం చేసింది. ఈ పరిణామాల నేపథ్యంలో తారిక్ పర్యటనపై అనిశ్చితి కొనసాగుతోంది.

# రామ మందిర విరాళాలపై ఎఫ్ఐఆర్ డిమాండ్

### ముగ్గురిపై కేసు పెట్టాలంటున్న న్యాయవాదులు

అయోధ్య రామ మందిర విరాళాల వ్యవహారం మరోసారి వివాదంగా మారింది. మాజీ శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, మాజీ ట్రస్టీ అనిల్ మిశ్రా, ఆలయ అధికారి గోపాల్ రావుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఫైజాబాద్ బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. శనివారం జరిగిన సాధారణ సమావేశంలో న్యాయవా దులు ఈ నిర్ణయం తీసుకున్నారు. అనంతరం బార్ అసోసియేషన్ ప్రతినిధులు సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గౌరవ్ గ్రోవర్‌ను కలిసి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురికి ప్రభుత్వం, అధికారులు రక్షణ కల్పిస్తున్నారంటూ న్యాయవాదులు ఆరోపించారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసే వరకు ఆందోళన కొనసాగిస్తామని సంఘం అధ్యక్షుడు కలికా ప్రసాద్ మిశ్రా హెచ్చరించారు. దేవాలయానికి భక్తులు సమర్పించిన నగదు, విలువైన వస్తువుల దుర్వినియోగం జరిగిందన్న ఆరోపణలపై జూన్‌లో వివాదం మొదలైంది. జూన్ 25న ఇప్పటికే ఎనిమిది మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే చంపత్ రాయ్, అనిల్ మిశ్రా, గోపాల్ రావు పాత్రపై కూడా విచారణ జరగాలని ఫైజాబాద్ న్యాయవాదులు డిమాండ్ చేస్తున్నారు. జూన్ 29న జరిగిన సమావేశంలో అరెస్టైన ఎనిమిది మంది తరఫున కేసులు వాదించకూడదని బార్ అసోసియేషన్ నిర్ణయించింది. నిర్ణయాన్ని ఉల్లంఘించే సభ్యుడికి రూ.5 లక్షల జరిమానా విధిస్తామని ప్రకటించింది. ఈ ముగ్గురు అయోధ్యను విడిచిపెట్టాలని కూడా అప్పట్లో డిమాండ్ చేసింది. ఆలయ కానుకల దుర్వినియోగం భక్తులు, న్యాయవాదుల మనోభావాలను దెబ్బతీసిందని బార్ అసోసియేషన్ కార్యదర్శి శైలేంద్ర జైస్వాల్ అన్నారు. ఈ వ్యవహారం కారణంగా చంపత్ రాయ్, అనిల్ మిశ్రా తమ ట్రస్ట్ పదవులకు రాజీనామా చేశారు. మరోవైపు విరాళాల అక్రమాలపై దర్యాప్తు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం సిట్ తన తుది నివేదికను సమర్పించి చంపత్ రాయ్, అనిల్ మిశ్రాపై వచ్చిన విరాళాల దొంగతనం ఆరోపణల నుంచి వారిని తప్పించినట్లు సమాచారం.

# నిన్నటి ఓటమి నిప్పుగా.. రేపటి పోరాటం పిడుగులా..

## 175 గడపల్లో జగన్ సమరశంఖం..!

రాష్ట్ర రాజకీయాల్లో వైఎస్సార్‌సీపీకి ఎదురైన ఘోర పరాజయం తర్వాత కూడా ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్ వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్న సంకేతాలు ఇస్తున్నారు. ఒకప్పుడు రోడ్డెక్కితే జనసందోహంతో ట్రాఫిక్ స్తంభించే స్థాయిలో జనాకర్షణ కలిగిన నేతగా ఎదిగిన జగన్.. 2024 ఎన్నికల్లో పార్టీని కేవలం 11 అసెంబ్లీ స్థానాలకే పరిమితం చేయడం రాజకీయంగా సంచలనమే. అయితే ఓటమి తర్వాత కూడా వైఎస్సార్‌సీపీకి దాదాపు 40 శాతం ఓటు బ్యాంకు ఉండటం ఆ పార్టీకి ఉన్న అసలు బలం. అదే బలాన్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరిగి నిరూపించుకోవాలన్న లక్ష్యంతో జగన్ వ్యూహాలకు పదును పెడుతున్నట్లు కనిపిస్తోంది. అధికారం దూరమైనా.. పోరాటం మాత్రం ఆగదన్న సంకేతాన్ని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి.

### నాయకులందరూ రోడ్డుపైకి రావాల్సిందే

ఇక పార్టీని కేవలం ప్రకటనలతో నడిపించే పరిస్థితి లేదని జగన్ ఇప్పటికే నేతలకు స్పష్టమైన సందేశం ఇచ్చినట్లు తెలుస్తోంది. దమ్ము, ధైర్యం ఉండాలి.. ప్రత్యర్థులను ఎదుర్కొనే సత్తా ఉండాలి.. ఒత్తిళ్లకు తలొగ్గకుండా పార్టీ కోసం నిలబడే నాయకత్వం కావాలన్నది ఆయన తాజా వైఖరిగా కనిపిస్తోంది. పార్టీకి కష్టకాలం వచ్చినప్పుడు పక్కకు తప్పుకునే వారికి చోటు లేదని, క్షేత్రస్థాయిలో నిలబడి పోరాడగలిగిన వారే ముందుండాలని జగన్ పదేపదే చెబుతున్నారు. అంటే స్థానిక పోరును ఆయన కేవలం ఎన్నికగా కాకుండా.. వైఎస్సార్‌సీపీ భవిష్యత్తుకు జరిగే రాజకీయ పరీక్షగా చూస్తున్నారన్నది స్పష్టమవుతోంది.

### ఎన్నికలకు సన్నద్ధమన్న భావన

ఈ నేపథ్యంలో ఈనెల 25న తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో జరగనున్న కీలక సమావేశానికి ప్రాధాన్యం పెరిగింది. మొత్తం 175 నియోజకవర్గాలకు చెందిన ముఖ్య నేతలు, 11 మంది ఎమ్మెల్యేలు, ఇంచార్జ్‌లు, కోఆర్డినేటర్లతో జగన్ నేరుగా భేటీ కానున్నారు. ఇప్పటికే కూటమి పక్షాలు స్థానిక సంస్థల ఎన్నికలపై తమదైన రీతిలో సమావేశాలు నిర్వహించుకుని వ్యూహాలను సిద్ధం చేసుకుంటున్నాయి.



ఎవరి స్థాయిలో వారు స్వరం వినిపిస్తూ క్షేత్రస్థాయి సమీకరణాలపై దృష్టి పెట్టారు. ఇప్పుడు జగన్ నిర్వహించే సమావేశం ద్వారా వైఎస్సార్‌సీపీ కూడా తన ఎన్నికల యంత్రాంగాన్ని కదిలించేందుకు సిద్ధమవుతోంది. నియోజకవర్గాల వారీగా బలాబలాలు, అభ్యర్థుల ఎంపిక, ప్రత్యర్థులను ఎదుర్కొనే వ్యూహాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

### అన్ని చోట్ల బరిలోకి దిగాల్సిందే!

ఆరు నూరైనా అన్ని స్థానాల్లో పోటీ చేయాలన్న పట్టుదలతో వైఎస్సార్‌సీపీ ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. ఓటమి తర్వాత పార్టీ బలహీనపడిందన్న ప్రచారానికి స్థానిక ఎన్నికల ద్వారా సమాధానం చెప్పాలని జగన్ భావిస్తున్నారన్నది రాజకీయ వర్గాల అంచనా. 40 శాతం ఓటు బ్యాంకు కాగితాలపై ఉన్న సంఖ్య మాత్రమేనా.. లేక ఇప్పటికీ క్షేత్రస్థాయిలో జగన్‌కు ఉన్న రాజకీయ బలమా అన్నది తేల్చే తొలి పరీక్ష ఇదే. 175 నియోజకవర్గాల నేతలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా జగన్ పార్టీకి ఒకటే సందేశం ఇవ్వబోతున్నట్లు కనిపిస్తోంది అధికారం పోయినా పోరాటం పోదు.. సీట్లు తగ్గినా పట్టుదల తగ్గదు.. ప్రత్యర్థులు ఎంత బలంగా ఉన్నా వెనక్కి తగ్గేది లేదనే! స్థానిక పోరు వైఎస్సార్‌సీపీకి ఇప్పుడు కేవలం ఎన్నిక కాదు.. రాజకీయ పునరాగమనానికి తొలి అడుగు.

దేశ రాజకీయాల్లో ఎన్నికలు, అధికార పోరు, పార్టీ వ్యూహాలు సాధారణంగా ప్రధాన చర్చలుగా కనిపిస్తాయి. కానీ ఇప్పుడు మరో అంశం నెమ్మదిగా రాజకీయ కేంద్రంగా మారుతోంది. అదే విద్యార్థుల భవిష్యత్తు. చదువు కోసం కుటుంబాలు చేస్తున్న ఖర్చు, కోచింగ్ కేంద్రాలపై పెరుగుతున్న ఆధారపడటం, పరీక్షల నిర్వహణపై అనుమానాలు, వైద్య విద్య అందని దూరంగా మారడం, ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ఒత్తిడి వంటి అంశాలు యువతలో అసంతృప్తిని పెంచుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేపట్టిన 'ఛాత్రోన్ కీ గూంజ్' కార్యక్రమం విద్యార్థుల సమస్యలను రాజకీయ చర్చలోకి తీసుకురావాలనే ప్రయత్నంగా ముందుకు వచ్చింది. కోటాలో విద్యార్థులతో రాహుల్ గాంధీ మాట్లాడటం ఈ ప్రచారానికి కీలక ఘట్టంగా నిలిచింది. విద్యార్థుల ప్రశ్నలను వినడం, వారి అనుభవాలను నేరుగా తెలుసుకోవడం ద్వారా ఆయన ఒక రాజకీయ నాయకుడి పాత్రకే పరిమితం కాకుండా యువతతో సంభాషించే నాయకుడిగా కనిపించే ప్రయత్నం చేశారు. పట్నా, ప్రయాగ్‌రాజ్‌లో విద్యార్థులతో సమావేశాలు నిర్వహించాలనే ప్రణాళిక, ఢిల్లీలో భారీ కార్యక్రమంతో ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలనే లక్ష్యం ఈ అంశానికి మరింత రాజకీయ ప్రాధాన్యత తెచ్చింది. ఇక్కడ అసలు ప్రశ్న రాహుల్ గాంధీ కార్యక్రమం ఎంత పెద్దది అన్నది కాదు; విద్యార్థుల జీవితాల్లో నిజంగా ఏ సమస్యలు పేరుకుపోయాయి అన్నదే. ఒక పరీక్షలో విజయం సాధించడానికి ప్రతిభ కంటే కోచింగ్ అవసరమవుతున్న పరిస్థితి ఎందుకు వచ్చిందన్న ప్రశ్న యువతలో బలపడుతోంది. తల్లిదండ్రులు అప్పులు చేసి పిల్లలను కోచింగ్ కేంద్రాలకు పంపాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందన్న ఆలోచన పెరుగుతోంది. ఈ ప్రశ్నలకు రాజకీయ సమాధానం కావాలని యువత కోరుకుంటే, అది దేశ రాజకీయాల్లో కొత్త చర్చకు దారి తీసే అవకాశముంది.

- యువత ఆశగా మారుతున్న కొత్త రాజకీయ స్వరం
- చదువుపై ప్రశ్నలు.. భవిష్యత్తుపై ఆశలు
- విద్యార్థుల గుండెల్లో మొదలైన కొత్త చర్చ






# ఛాత్రోన్ కీ గూంజ్

# ఉద్వేగం..భావోద్వేగం

## విద్యార్థుల స్వరం.. రాహుల్ గళం






భారత విద్యా వ్యవస్థలో కోచింగ్ సంస్కృతి ఎంతగా పెరిగిందో కోటా వంటి నగరాలు స్పష్టంగా చూపిస్తున్నాయి. దేశంలోని అనేక ప్రాంతాల నుంచి వేలాది మంది విద్యార్థులు వైద్య, ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల కోసం కోటా వంటి కేంద్రాలకు చేరుకుంటున్నారు. ఒకప్పుడు పాఠశాల, కళాశాల విద్యే విద్యార్థి భవిష్యత్తుకు ప్రధాన ఆధారం. ఇప్పుడు ప్రవేశ పరీక్షల్లో మంచి ర్యాంక్ సాధించాలంటే అదనపు కోచింగ్ తప్పనిసరి అన్న భావన బలపడింది. దీనివల్ల విద్య అనేది హక్కు నుంచి ఖర్చుతో కూడిన పోటీగా మారుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. రాహుల్ గాంధీ కోటాలో లేవనెత్తిన ప్రధాన ప్రశ్నల్లో ఇదొకటి.

**• కోచింగ్ కేంద్రాల నీడలో కుంగుతున్న కలలు**

దేశంలో కోచింగ్ కేంద్రాలు ఎందుకు ఇంతగా ప్రాచుర్యం పొందాయి? వైద్య విద్య ఎందుకు ఇంత ఖరీదైంది? విద్యా రంగంలో ప్రైవేటీకరణ ఎందుకు పెరుగుతోంది? ఇవి కేవలం రాజకీయ ప్రసంగానికి ఉపయోగపడే ప్రశ్నలు కావు. మధ్యతరగతి కుటుంబం ప్రతి నెలా ఎదుర్కొంటున్న ఆర్థిక ఒత్తిడికి సంబంధించిన ప్రశ్నలు. ఒక పిల్లవాడి చదువు కోసం తల్లిదండ్రులు ఇంటి పొదుపు మొత్తం ఖర్చు చేయాల్సి వస్తే, మరో కుటుంబం కోచింగ్ ఫీజు భరించలేక వెనుకబడితే, విద్యలో సమాన అవకాశాలపై సహజంగానే ప్రశ్నలు వస్తాయి. ప్రతిభకు తలుపులు తెరవాల్సిన విద్యా వ్యవస్థ, ఆర్థిక సామర్థ్యాన్ని కూడా ప్రవేశ టికెట్‌గా మార్చకూడదన్న భావన యువతలో పెరుగుతోంది. రాహుల్ గాంధీ ఈ అసంతృప్తిని రాజకీయ వేదికపైకి తీసుకురావడం వల్ల విద్యార్థుల మధ్య ఒక కొత్త చర్చ మొదలైంది. చదువు అంటే కేవలం పరీక్షలో ర్యాంక్ కాదు, భవిష్యత్తును నిర్మించుకునే అవకాశం అనే భావనకు ప్రాధాన్యం పెరుగుతోంది. ఈ మార్పు కేవలం ఒక పార్టీకి మద్దతుగా మారుతుందా, లేక విద్యా విధానంపై విస్తృత ప్రజా ఉద్యమంగా మారుతుందా అన్నది భవిష్యత్తు నిర్ణయించాల్సి ఉంటుంది.

**• నీట్ నుంచి సీబీఎస్ఈ వరకు ప్రశ్నల పరంపర**

విద్యార్థుల ఆందోళన ఒక్క నీట్ పరీక్షతో ముగియడం లేదు. సీబీఎస్ఈ పరీక్షలు, ప్రవేశ పరీక్షల విధానం, పరీక్షల నిర్వహణలో పారదర్శకత, ఫలితాలపై నమ్మకం, పేపర్ లీక్ ఆరోపణలు, సీట్ల కొరత, ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజులు వంటి అనేక అంశాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. ఒక విద్యార్థి సంవత్సరాల పాటు చదివి ఒకే పరీక్షపై తన భవిష్యత్తును ఆధారపెట్టుకోవాల్సిన పరిస్థితి ఎంత న్యాయమైనదన్న ప్రశ్న ఇప్పుడు వినిపిస్తోంది. పరీక్షలో చిన్న పొరపాటు జరిగినా విద్యార్థి ఒక సంవత్సరం వెనుకబడే పరిస్థితి ఉంది. కుటుంబం మరోసారి ఫీజులు చెల్లించాలి. మరోసారి కోచింగ్ తీసుకోవాలి. మరోసారి అదే ఒత్తిడిని ఎదుర్కోవాలి. ఈ చక్రం విద్యార్థి జీవితాన్ని చదువు కంటే ఒత్తిడితో నింపుతోందన్న భావన బలపడుతోంది. రాహుల్ గాంధీ విద్యా వ్యవస్థపై మాట్లాడుతున్నప్పుడు నీట్, సీబీఎస్ఈ వంటి పరీక్షలను ప్రస్తావించడం అందుకే రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. ఆయన దృష్టిలో సమస్య ఒక పరీక్ష నిర్వహణలోని లోపం మాత్రమే కాదు; మొత్తం విద్యా విధానంపై తిరిగి ఆలోచించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ విద్యా సంస్థలకు తగినంత నిధులు కేటాయిస్తున్నామా? గ్రామీణ విద్యార్థికి పట్టణ విద్యార్థితో సమాన అవకాశాలు ఉన్నాయా? పేద కుటుంబానికి చెందిన ప్రతిభావంతుడైన విద్యార్థి ఖరీదైన కోచింగ్ లేకుండా పోటీ చేయగలడా? వైద్య విద్యలో సీటు కోసం భారీ మొత్తాలు అవసరమయ్యే పరిస్థితిని ఎలా మార్చాలి? ఇలాంటి ప్రశ్నలు విద్యార్థుల ఆలోచనలను పరీక్షల నుంచి విధానాల వైపు మళ్లిస్తున్నాయి. అదే 'ఛాత్రోన్ కీ గూంజ్' కార్యక్రమానికి రాజకీయంగా ప్రత్యేకతను ఇస్తోంది. విద్యార్థి కేవలం ఓటరు కాదు, దేశ భవిష్యత్తును నిర్ణయించే పౌరుడు అన్న భావన ఈ చర్చలో ముందుకు వస్తోంది.

**• విద్యార్థులతో కనెక్ట్ అవుతున్న రాహుల్**

రాహుల్ గాంధీ రాజకీయ ప్రయాణంలో యువతతో అనుసంధానం కొత్త విషయం కాదు. కానీ విద్యార్థుల సమస్యలను నేరుగా వినడం ద్వారా ఏర్పడుతున్న సంబంధం మరో కోణాన్ని చూపుతోంది. భారీ సభలో ప్రసంగించడం కంటే విద్యార్థుల మధ్య కూర్చొని వారి ప్రశ్నలు వినడం రాజకీయ కమ్యూనికేషన్‌లో భిన్నమైన పద్ధతి. కోటాలో విద్యార్థులతో జరిగిన సంభాషణ ఈ కోణంలో చర్చకు వచ్చింది. యువతలో పెరుగుతున్న అసంతృప్తిని కేవలం ఎన్నికల నినాదంగా కాకుండా విధానపరమైన ప్రశ్నగా ప్రస్తావించాలనే ప్రయత్నం ఆయన ప్రసంగాల్లో కనిపిస్తోంది. "నా సమస్యను ఎవరు వింటున్నారు?" అన్న ప్రశ్నకు సమాధానం కోసం చూస్తున్న విద్యార్థికి, తన మాటను నేరుగా వినే నాయకుడు సహజంగానే దగ్గరగా అనిపించవచ్చు. ఇదే రాహుల్ గాంధీకి విద్యార్థుల్లో ఏర్పడుతున్న కనెక్షన్‌కు ఒక కారణంగా రాజకీయ విశ్లేషకులు చూడవచ్చు. అయితే ఈ అనుసంధానం శాశ్వత రాజకీయ మద్దతుగా మారాలంటే మాటలకంటే కార్యాచరణ కీలకం. విద్యా బడ్జెట్ పెంపు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల బలోపేతం, విద్యార్థులకు అందుబాటులో ఉండే ఫీజులు, పరీక్షల పారదర్శకత, కోచింగ్‌పై ఆధారపడాల్సిన అవసరాన్ని తగ్గించే విధానాలు వంటి అంశాలపై స్పష్టమైన ప్రత్యామ్నాయం చూపించాల్సి ఉంటుంది. యువతకు నాయకుడి ప్రసంగం కంటే తమ భవిష్యత్తుపై నమ్మకం ముఖ్యం. రాహుల్ గాంధీ ఆ నమ్మకాన్ని కల్పించగలిగితే, విద్యార్థులతో ఏర్పడుతున్న రాజకీయ సంబంధం మరింత బలపడే అవకాశం ఉంది. అదే సమయంలో యువతలో ఎవరికైనా మద్దతు ఇవ్వాలన్న నిర్ణయం కేవలం భావోద్వేగంతో కాకుండా విధానాలు, పనితీరు, ప్రత్యామ్నాయాల ఆధారంగా ఉండటం ప్రజాస్వామ్యానికి ఆరోగ్యకరం.

**• దేశ మార్పు కోసం యువత వెతుకుతున్న దారి**

భారతదేశ యువ జనాభా రాజకీయాల్లో కీలక శక్తిగా మారుతున్న సమయంలో విద్యా సమస్యలను రాజకీయ అజెండాలో ముందుకు తేవడం ప్రభావవంతమైన వ్యూహంగా మారవచ్చు. యువత ఉద్యోగం కోరుకుంటోంది. నాణ్యమైన విద్య కోరుకుంటోంది. చదువుకున్న తర్వాత సరైన అవకాశాలు కావాలని కోరుకుంటోంది. కుటుంబ ఆర్థిక పరిస్థితి తన కలలకు అడ్డంకిగా మారకూడదని కోరుకుంటోంది. పరీక్ష రాసినప్పుడు ఫలితం న్యాయంగా వస్తుందన్న నమ్మకం కావాలని కోరుకుంటోంది. ఇది కేవలం విద్యార్థుల డిమాండ్ కాదు; రేపటి భారతదేశం ఎలా ఉండాలన్న దానిపై యువత అడుగుతున్న ప్రశ్న. ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పే రాజకీయ నాయకుడిగా రాహుల్ గాంధీ తనను తాను నిలబెట్టుకోవాలనే ప్రయత్నం 'ఛాత్రోన్ కీ గూంజ్' ద్వారా స్పష్టంగా కనిపిస్తోంది. రాహుల్ కోసం యువత తపిస్తోంది అన్న భావనను పూర్తిగా నిర్ధారించాలంటే భవిష్యత్ ఎన్నికల్లో వారి రాజకీయ ప్రవర్తనను గమనించాలి. కానీ ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. విద్యార్థుల సమస్యలపై రాజకీయ నాయకులు మాట్లాడాలని యువత కోరుకుంటోంది. దేశ భవిష్యత్తు గురించి చర్చించేటప్పుడు విద్యా విధానాన్ని కేంద్రంగా పెట్టాలని కోరుకుంటోంది. ఈ మార్పు రాహుల్ గాంధీకి రాజకీయంగా ఒక అవకాశం. ఆయన దాన్ని ఎలా ఉపయోగించుకుంటారన్నదే కీలకం. యువతను ఆకర్షించడం ఒక దశ; వారి సమస్యలకు పరిష్కార మార్గం చూపించడం అసలు పరీక్ష. అందుకే 'ఛాత్రోన్ కీ గూంజ్' కార్యక్రమం రాహుల్ గాంధీకి కేవలం రాజకీయ ప్రచారం కాకుండా, తన నాయకత్వంపై యువతలో నమ్మకాన్ని నిర్మించుకునే పరీక్షగా కూడా మారుతోంది. విద్యార్థుల గొంతు రాజకీయ వేదికపై ఎంత బలంగా వినిపిస్తుందో, ఆ గొంతుకు రాజకీయ విధానం ఎంత బలమైన సమాధానం ఇస్తుందో రాబోయే రోజులు నిర్ణయించనున్నాయి.

**• ఆశా కిరణమా.. రాజకీయ పరీక్షా?**

రాహుల్ గాంధీని యువత దేశ ఆశా కిరణంగా చూస్తోందన్న రాజకీయ భావన ఈ కార్యక్రమం చుట్టూ బలపడుతోంది. అయితే ఆ ఆశ కేవలం ఒక నాయకుడిపై వ్యక్తమయ్యే అభిమానంగా కాకుండా, మార్పు కోసం యువతలో పెరుగుతున్న ఆకాంక్షగా అర్థం చేసుకోవాలి. విద్యార్థులు ఇప్పుడు కేవలం ఉద్యోగం కోసం చదవడం కాదు; తమకు ఎలాంటి దేశం కావాలన్న ప్రశ్న కూడా వేస్తున్నారు. సమాన అవకాశాలు ఉండే దేశం కావాలి. ప్రతిభకు విలువ ఉండే విద్యా వ్యవస్థ కావాలి. డబ్బున్న కుటుంబానికి మాత్రమే కాదు, సామాన్య కుటుంబానికి చెందిన విద్యార్థికీ ఉన్నత విద్య అందుబాటులో ఉండాలి. కోచింగ్ కేంద్రం లేకుండా కూడా ప్రతిభను నిరూపించుకునే అవకాశం ఉండాలి. పరీక్షల విషయంలో పారదర్శకత ఉండాలి. ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకం పెరగాలి. ప్రైవేటీకరణ పెరుగుతున్న వేళ సామాన్యుడి విద్యా భారం తగ్గాలి. ఇవన్నీ యువతలో పెరుగుతున్న సామాజిక ఆకాంక్షలు. రాహుల్ గాంధీ ఈ ప్రశ్నలను తన రాజకీయ పోరాటంలో ప్రధాన అంశాలుగా మార్చగలిగితే, విద్యార్థులతో ఏర్పడుతున్న అనుబంధం దేశ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి దారి తీసే అవకాశం ఉంది. అయితే ఆశను రాజకీయ విజయంగా మార్చేది నినాదం కాదు, నిరంతర పోరాటం, స్పష్టమైన విధానం, ఆచరణలో కనిపించే మార్పు. రాహుల్ గాంధీకి ఇప్పుడు ఎదురుగా ఉన్న అసలు సవాలు ఇదే. విద్యార్థుల గొంతును వినడం మొదటి అడుగు మాత్రమే. ఆ గొంతును పార్లమెంట్‌లో వినిపించడం, విధానాలుగా మార్చడం, దేశవ్యాప్తంగా విద్యార్థుల్లో నమ్మకాన్ని పెంచడం తదుపరి అడుగులు. 'ఛాత్రోన్ కీ గూంజ్' ఆ ప్రయాణానికి ప్రారంభ సంకేతంగా నిలిస్తే, భారత రాజకీయాల్లో యువత పాత్ర మరింత పెరిగే అవకాశం ఉంది. రాహుల్ గాంధీ దేశ ఆశా కిరణమా కాదా అన్నది కాలమే నిర్ణయిస్తుంది; కానీ విద్యార్థుల భవిష్యత్తుపై ప్రశ్నలు అడగాల్సిన సమయం వచ్చిందన్న సందేశాన్ని మాత్రం ఈ కార్యక్రమం బలంగా ముందుకు తెస్తోంది. ఇప్పుడు రాజకీయ పార్టీల ముందున్న పరీక్ష ఒక్కటే యువత గొంతును వినడం మాత్రమేనా, లేక ఆ గొంతులోని బాధను విధానంగా మార్చి భవిష్యత్తుకు దారి చూపడమా?

**• దేశ రాజకీయాల్లో యువత ప్రశ్నలకు కొత్త దిశ**

'ఛాత్రోన్ కీ గూంజ్' కార్యక్రమం ముందుకు సాగుతున్న కొద్దీ విద్యార్థుల సమస్యలు మరింత విస్తృత రాజకీయ చర్చగా మారుతున్నాయి. కోటాలో విద్యార్థులతో రాహుల్ గాంధీ నిర్వహించిన సంభాషణతో మొదలైన ఈ ప్రయత్నం, పట్నా, ప్రయాగ్‌రాజ్ వంటి నగరాలకు విస్తరించనుంది. చివరగా ఢిల్లీలో భారీ కార్యక్రమంతో విద్యార్థుల గొంతును దేశవ్యాప్తంగా ప్రతిధ్వనింపజేయాలనే లక్ష్యం కనిపిస్తోంది. అయితే ఈ కార్యక్రమం ప్రాధాన్యం కేవలం రాహుల్ గాంధీ రాజకీయ ప్రచారానికే పరిమితం కాదు. నీట్, సీబీఎస్ఈ పరీక్షలు, కోచింగ్ సంస్కృతి, ఖరీదైన వైద్య విద్య, ప్రైవేటీకరణ వంటి అంశాలపై యువతలో ఉన్న ఆందోళనలను ఒకే వేదికపైకి తీసుకురావడం దీని ప్రధాన లక్ష్యం. చదువు ఒక హక్కుగా ఉండాలా.. లేక ఆర్థిక స్థోమత ఉన్నవారికే అందుబాటులో ఉండే అవకాశంగా మారాలా? అన్న ప్రశ్న ఇప్పుడు కీలకంగా మారుతోంది. ప్రభుత్వ పెట్టుబడులు పెరగాలి, విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించాలి, పరీక్షలపై నమ్మకం పెంచాలి అన్న డిమాండ్లు బలపడుతున్నాయి. రాహుల్ గాంధీ ఈ స్వరాన్ని ఎంతవరకు రాజకీయ విధానంగా మార్చగలరన్నదే తదుపరి కీలక అంశం. విద్యార్థులతో మొదలైన ఈ సంభాషణ దేశవ్యాప్తంగా యువత ఆకాంక్షలకు వేదికగా మారితే, విద్యా విధానం రాజకీయ అజెండాలో మరింత కీలక స్థానాన్ని పొందే అవకాశం ఉంది. ఇది ఒక కార్యక్రమం ముగింపు కాదు.. యువత భవిష్యత్తుపై మొదలైన పెద్ద రాజకీయ సంభాషణకు ఆరంభం కావచ్చు.





## ఇంకా చాలా ఉంది!

**విద్యార్థుల గొంతుకగా 'ఛాత్రోన్ కీ గూంజ్'**

రాహుల్ గాంధీ చేపట్టిన 'ఛాత్రోన్ కీ గూంజ్' కార్యక్రమం దేశ విద్యా వ్యవస్థలోని సమస్యలను విద్యార్థుల గొంతుతో వెలుగులోకి తీసుకొస్తోంది. NEET, CBSE పరీక్షలు, కోచింగ్ సంస్కృతి, ఖరీదైన విద్య, ప్రైవేటీకరణ వంటి అంశాలపై యువతలో ఉన్న ఆందోళనలను రాజకీయ చర్చగా మార్చేందుకు ఈ కార్యక్రమం ప్రయత్నిస్తోంది.

**కోచింగ్ కేంద్రాలపై పెరుగుతున్న ఆధారం**

విద్యార్థుల భవిష్యత్తు కోచింగ్ కేంద్రాలపై ఆధారపడే పరిస్థితి ఎందుకు వచ్చిందన్నది రాహుల్ గాంధీ ప్రధానంగా ప్రశ్నిస్తున్నారు. వైద్య విద్య ఎందుకు ఖరీదైంది, పేద మధ్యతరగతి కుటుంబాలు పిల్లల చదువు కోసం భారీగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఎందుకు ఏర్పడిందన్న ప్రశ్నలు ఇప్పుడు విద్యార్థుల్లో విస్తృత చర్చకు కారణమవుతున్నాయి.

**పరీక్షల నుంచి విద్యా విధానంపై చర్చ**

నీట్, సీబీఎస్ఈ వంటి పరీక్షల్లో సమస్యలను మాత్రమే ప్రస్తావించకుండా, దేశ మొత్తం విద్యా వ్యవస్థను పునరాలోచించాల్సిన అవసరాన్ని రాహుల్ గాంధీ ముందుకు తెస్తున్నారు. ప్రభుత్వ విద్యా రంగంలో పెట్టుబడులు పెరగాలి, విద్యార్థులకు సమాన అవకాశాలు రావాలి, ఆర్థిక స్థోమత విద్యకు అడ్డంకిగా మారకూడదన్న అంశాలు ఈ కార్యక్రమంలో ప్రధానంగా వినిపిస్తున్నాయి.

**యువతతో రాహుల్ రాజకీయ అనుసంధానం**

కోటాలో విద్యార్థులతో నేరుగా మాట్లాడిన రాహుల్ గాంధీ, వారి సమస్యలను వినే నాయకుడిగా తనను తాను ప్రదర్శించే ప్రయత్నం చేస్తున్నారు. పట్నా, ప్రయాగ్‌రాజ్ సమావేశాలు, ఢిల్లీలో భారీ కార్యక్రమం ద్వారా ఈ అనుసంధానాన్ని దేశవ్యాప్తంగా విస్తరించాలనే లక్ష్యం కనిపిస్తోంది. యువత ప్రశ్నలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించడం ఇందులో కీలక అంశంగా మారింది.

**యువత ఆశలకు రాజకీయ వేదిక**

'ఛాత్రోన్ కీ గూంజ్' కేవలం ఒక రాజకీయ కార్యక్రమంగా కాకుండా యువత భవిష్యత్తుపై జరుగుతున్న పెద్ద చర్చగా మారే అవకాశం ఉంది. విద్య అందరికీ అందుబాటులో ఉండాలి, ప్రతిభకు ఆర్థిక పరిస్థితి అడ్డంకి కాకూడదు, ప్రభుత్వ పెట్టుబడులు పెరగాలి అన్న ఆకాంక్షలకు ఈ కార్యక్రమం వేదికగా నిలుస్తోంది. ఈ స్వరాన్ని విధానంగా మార్చడమే రాహుల్‌కు అసలు సవాలు.

### పాకిస్తాన్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌ను
# ఇంగ్లాండ్ ఘనంగా ఆరంభించింది.

పాకిస్తాన్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌ను ఇంగ్లాండ్ ఘనంగా ఆరంభించింది. లీడ్స్ వేదికగా జరిగిన తొలి టెస్టులో పాక్‌ను చిత్తు చిత్తుగా ఓడించింది. శుక్రవారం ఇన్నింగ్స్ 103 పరుగుల తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది. తొలి టెస్టును ఇంగ్లాండ్ మూడు రోజుల్లోనే ముగించడం విశేషం. ఈ మ్యాచ్‌లో మొదటి రోజు నుంచి ఇంగ్లాండ్ ఆధిపత్యం ప్రదర్శించింది. తొలి ఇన్నింగ్స్‌లో పాక్‌ను 171 పరుగులకే ఆలౌట్ చేసింది. ఆ తర్వాత ఇంగ్లాండ్ బ్యాటింగ్‌కు దిగగా.. ఆ జట్టులో హ్యారీ బ్రూక్(91), జోర్డన్ కాక్స్(73), జో రూట్ (66), డాన్ లారెన్స్(51) సత్తాచాటారు. ఓవర్‌నైట్ స్కోరు 366/8తో శుక్రవారం ఆట కొనసాగించిన ఇంగ్లాండ్ 409 పరుగుల వద్ద ఆలౌటైంది. దీంతో తొలి ఇన్నింగ్స్ 238 పరుగుల భారీ ఆధిక్యం సాధించింది. మూడో రోజు తొలి సెషన్‌లోనే రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించిన పాక్ మరోసారి చేతులెత్తేసింది. కేవలం 37.3 ఓవర్లపాటే బ్యాటింగ్ చేసి 135 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో ఏ ఒక్కరూ పోరాడలేదు. రిజ్వాన్(41) టాప్ స్కోరర్. అజాన్ అవైస్(9), ఇమామ్ ఉల్ హక్(0), షాన్ మసూద్(29), అబ్దుల్లా షఫీక్(15), సౌద్ షకీల్(14), సల్మాన్ అఘా(4).. ఇలా ఆ జట్టు బ్యాటింగ్ లైనప్ తేలిపోయింది. పాక్ బ్యాటర్లు ఇంగ్లాండ్ బౌలింగ్‌ను ఎదుర్కోలేక పెవిలియన్‌కు క్యూకట్టారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఓలి రాబిన్సన్, జోఫ్రా ఆర్చర్, జోష్ టంగ్ చెరో 3 వికెట్లు పడగొట్టి పాక్ పతనాన్ని శాసించారు. దీంతో మరో రెండు రోజుల ఆట ఉండగానే ఇంగ్లాండ్ భారీ విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ పేసర్లే 20 వికెట్లు తీయడం గమనార్హం. 2001లో పాక్‌తో జరిగిన టెస్టులో కూడా పేసర్లే మొత్తం వికెట్లు తీశారు. తాజా విక్టరీతో మూడు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లాండ్ 10తో ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ నెల 27 నుంచి రెండో టెస్టు ప్రారంభంకానుంది.






# శ్రీలంక జట్టులోకి కొత్త బ్యాటర్

భారత్‌శ్రీలంక మధ్య రెండో టెస్టు ఆదివారం నుంచి కొలంబోలోని సింహలీస్ స్పోర్ట్స్ క్లబ్ (SSC) మైదానం వేదికగా ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో గెలిచి మంచి జోష్‌లో ఉన్న భారత్.. అదే జోరును కొలంబోలోనూ కొనసాగించాలని ఉవ్విళ్లూరుతోంది. మరోవైపు గాలే టెస్టులో ఘోర ఓటమి చవిచూసిన శ్రీలంక తిరిగి పుంజుకోవాలన్న పట్టుదలతో ఉంది. ఈ క్రమంలో ప్రీమ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో మాట్లాడిన లంక కెప్టెన్ ధనంజయ డి సిల్వా కీలక వ్యాఖ్యలు చేశాడు. రెండో టెస్టులో భారత్‌ను అడ్డుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని సిల్వా తెలిపాడు.
"బ్యాటింగ్‌లో భారీ స్కోర్ సాధించి, అనంతరం ప్రత్యర్థి వికెట్ల తీయడమే మా ప్రధాన వ్యూహం. గాలే టెస్టులో భారత్ కూడా ఇదే చేసింది. తొలి రెండు రోజులూ బ్యాటింగ్ చేసి టీమిండియా 460 పరుగులు సాధించింది. ఈ మ్యాచ్‌లో మేము కూబా బ్యాటింగ్ పరంగా మెరుగ్గా రాణించి, ప్రత్యర్థి జట్టు 20 వికెట్లు తీసేందుకు ప్రయత్నిస్తాం.
తొలి మ్యాచ్‌లో ఓడిపోవడం నిరాశపరిచినా.. కొలంబోలో మాత్రం తొలి రోజు నుంచే పట్టు సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాం. సీనియర్ ఆటగాళ్లు జట్టులో లేనప్పటికి, యంగ్ టాలెంట్ రూపంలో మాకు చాలా అవకాశాలు ఉన్నాయి. ఇద్దరు సీమర్లు, ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగుతున్నాం.
ఈ మ్యాచ్ ద్వారా కామిల్ మిషార టెస్టుల్లో అరంగేట్రం చేయనున్నాడు. గతకొంత కాలంగా అతడు అద్భుతంగా రాణిస్తున్నాడు. ఇటీవల టీ20ల్లో సెంచరీ కూడా చేశాడు. అలాగే లెఫ్ట్ ఆర్మ్ పేసర్ విష్వ ఫెర్నాండోను జట్టులోకి తీసుకునే ఆలోచనలో ఉన్నామని" డిసిల్వా పేర్కొన్నాడు.

### నెదర్లాండ్స్ చేతిలో
# భారత్ ఓటమి..

**పురుషుల హాకీ ప్రపంచకప్-2026లో అమ్‌స్టెల్వీన్ వేదికగా నెదర్లాండ్స్‌తో జరిగిన సెకెండ్ రౌండ్ మ్యాచ్‌లో 3-1 తేడాతో భారత్ ఓటమి పాలైంది. దీంతో భారత జట్టు సెమీస్ అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారాయి. ఈ కీలక మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ సేన తేలిపోయింది.**
**ఫస్ట్ హాఫ్‌ల ఇరు జట్ల మధ్య పోరు హోరాహోరీగా సాగింది. భారత డిఫెన్స్ డచ్ జట్టు ఎటాక్‌ను సమర్థవంతంగా అడ్డుకుంది. దీంతో మొదటి రౌండ్ ముగిసే సరికి ఇరు జట్లు కూడా తమ గోల్ ఖాతాను తెరవలేకపోయాయి. అయితే సెకెండ్ హాఫ్‌లో అయితే నెదర్లాండ్స్ చెలరేగిపోయింది. మ్యాచ్ మూడో క్వార్టర్‌లో డ్యూకో టెల్గెన్‌క్యాంప్ అద్భుతమైన గోల్‌తో డచ్ జట్టును 1-0 ఆధిక్యంలోకి తీసుకెళ్లాడు. నాలుగో కార్వర్‌టర్‌లో థిజ్స్ వాన్ డామ్ మరో గోల్ సాధించి నెదర్లాండ్స్ ఆధిక్యాన్ని పెంచాడు. ఆ తర్వాత భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్‌ను పవర్ ఫుల్ డ్రాగ్ ఫ్లిక్‌తో గోల్‌గా భారత ఖాతాను తెరిచాడు. కానీ ఆ తర్వాత మరో గోల్‌ను భారత్ సాధించలేకపోయింది. ఇక చివరగా జ్స్ వాన్ డామ్ మరో గోల్ కొట్టి 3-1 తేడాతో నెదర్లాండ్స్ విజయాన్ని ఖాయం చేశాడు. ఈ విజయంతో డచ్ సెమీస్‌కు అర్హత సాధించింది.**
**ఇక భారత్ సెమీస్‌కు అర్హత సాధించాలంటే అద్భుతాలు జరిగాలి. టీమిండియా తమ చివరి మ్యాచ్‌లో అర్జెంటీనాపై భారీ విజయం సాధించడమే కాకుండా, ఇతర జట్ల మ్యాచ్ ఫలితాలుపై కూడా ఆధారపడాల్సి ఉంటుంది.**




అండర్20 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళా రెజ్లర్లు పతకాలతో అదరగొడుతున్నారు. ఈ టోర్నీలో భారత్ ఖాతాలో మరో మూడు పతకాలు చేరాయి. 68 కేజీల విభాగం స్వర్ణ పతక పోరులో చైనాకు చెందిన చెన్‌లింగ్ సాంగ్ చేతిలో 12 స్వల్ప తేడాతో పోరాడి ఓడిన మాన్సి లాథర్ రజత పతకంతో సరిపెట్టుకుంది. 57 కేజీల విభాగంలో తన్వీ మగ్దుమ్ 104 పాయింట్ల తేడాతో అగ్నియా (కెనడా)పై గెలుపొందగా.. 59 కేజీల విభాగంలో కోమల్ 52తో ఎడా బాలాజ్ (హంగేరీ)ని చిత్తుచేసి కాంస్య పతకాలను దక్కించుకున్నారు.

### అండర్20 ప్రపంచ రెజ్లింగ్..
# సత్తా చాటిన భారత మహిళలు

**స్వర్ణం నెగ్గిన కాజల్..**
అంతకుముందు శుక్రవారం జరిగిన 76 కేజీల విభాగం ఫైనల్లో 18 ఏళ్ల కాజల్ దోచాక్ 70తో చైనాకు చెందిన జింగ్రూ సన్‌ను చిత్తుచేసి స్వర్ణ పతకం గెలుచుకుని ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచింది. అలాగే, తను శర్మ (72 కేజీలు), సవిత (62 కేజీలు) ఫైనల్స్ లో జపాన్ రెజ్లర్ల చేతిలో ఓడిపోయి రజత పతకాలకు పరిమితమయ్యారు. టోర్నీ చివరి దశకు చేరుకోగా.. తదుపరి పురుషుల ఫ్రీస్టైల్ 57, 65, 79, 92 కేజీల విభాగాల్లో భారత రెజ్లర్లు పోటీపడనున్నారు.



# మిచెల్ స్టార్క్ 'సిక్సర్'.. 64 పరుగులకే కుప్పకూలిన బంగ్లాదేశ్

ఆస్ట్రేలియాపై తొలి టెస్టులో సంచలన విజయం సాధించిన బంగ్లాదేశ్‌కు (AUS vs BAN) రెండో టెస్టులో పెనుసవాల్ ఎదురైంది. మాక్నాయ్ మైదానంలో జరుగుతోన్న రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లాదేశ్ 64 పరుగులకే కుప్పకూలింది. తొలి ఆరుగురు బ్యాటర్లు సింగిల్ డిజిట్‌కే పరిమితం కాగా.. అందులో నలుగురు డకౌట్ కావడం గమనార్హం. బంగ్లా ఆఖరి బ్యాటర్ షోరిఫుల్ ఇస్లామ్ (14*) టాప్ స్కోరర్. అతడితోపాటు మెహిదీ హసన్ (11), హసన్ మహ్మూద్ (10), తౌజుల్ ఇస్లామ్ (11*) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. చివరి వికెట్‌కు తౌజుల్ షోరిఫుల్ 25 పరుగుల భాగస్వామ్యమే ఈ ఇన్నింగ్స్‌లో అత్యధికం. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్ 6, కమిన్స్ 3, జోష్ హేజిల్‌వుడ్ ఒక వికెట్ తీశారు.

**నిప్పులు చెరిగిన స్టార్క్**
తొలి టెస్టులో ఓటమితో తీవ్ర స్థాయిలో విమర్శలు ఎదుర్కొన్న ఆసీస్ టాస్ నెగ్గి ఫీల్డింగ్ ఎంచుకుంది. స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ (Starc) నిప్పులు చెరిగే బౌలింగ్‌తో బంగ్లాను బెంబేలెత్తించాడు. బంగ్లా కోల్పోయిన మొదటి నాలుగు వికెట్లను స్టార్క్ పడగొట్టాడు. తొలి బంతికే ఓపెనర్ షద్మాన్ (0)ను ఔట్ చేసిన స్టార్క్.. మరో ఓపెనర్ తన్జిద్ (0)ను కూడా డకౌట్ చేశాడు. మోమినల్ హక్ (9) కాస్త పోరాడినా అది సరిపోలేదు. స్టార్క్ బౌలింగ్‌లోనే వికెట్ సమర్పించుకున్నాడు. బంగ్లా కెప్టెన్ షాంటో (0)ను స్టార్క్ వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. సీనియర్ ప్లేయర్ ముస్తాఫికర్ రహీమ్ (5) కమిన్స్ బౌలింగ్‌లో బౌల్డ్ కాగా.. లిటన్ దాస్ (5)ను స్టార్క్ ఎల్బీ చేశాడు. దీంతో 21 పరుగులకే 6 వికెట్లను కోల్పోయింది. కేవలం తాను వేసిన తొలి 22 బంతుల్లోనే ఫైఫర్ తీసి స్టార్క్ అదరగొట్టాడు.

**ఆ నలుగురే..**
కనీసం 30 పరుగులైనా చేస్తుందా? లేదా? అనే పరిస్థితుల్లో ఉన్న బంగ్లాను (AUS vs BAN) మెహిదీ హసన్, షోరిఫుల్ తౌజుల్ భాగస్వామ్యాలు కాపాడాయి. మెహిదీ హసన్ కలిసి ఏడో వికెట్‌కు తొమ్మిది ఓవర్లలో 15 పరుగులు జోడించారు. వీరితోపాటు తస్కిన్ (1) కూడా వెంటవెంటనే పెవిలియన్‌కు చేరడంతో 40రన్స్ కూడా కష్టమేనని అంతా భావించారు. అనూహ్యంగా షోరిఫుల్, తౌజుల్ ఆఖర్లో బౌండరీలతో విరుచుకుపడ్డారు. వీరిద్దరూ ఐదు ఫోర్లు కొట్టడంతో బంగ్లా స్కోరు 64 పరుగులకు చేరుకుంది.




# చరిత్ర సృష్టించిన క్రిస్టియానో రొనాల్డో

**ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రొనాల్డో మరో అరుదైన రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.**
**సౌదీ ప్రో లీగ్‌లో భాగంగా అల్ రియాద్‌తో జరిగిన మ్యాచ్‌లో (అల్ నస్ర్ తరఫున) గోల్ చేయడంతో వరుసగా 25 సీజన్లలో గోల్ చేసిన తొలి ఫుట్‌బాలర్‌గా చరిత్ర సృష్టించాడు.**
**రొనాల్డో 2002-03 సీజన్ నుంచి ఇప్పటివరకు ప్రతి సీజన్‌లో కనీసం ఒక గోల్ చేశాడు. రొనాల్డోకు ముందు ఈ రికార్డు స్వీడన్ దిగ్గజం జ్లాటన్ ఇబ్రహిమోవిచ్ పేరిట ఉండేది. ఇబ్రహిమోవిచ్ 1999-2000 నుంచి 2022-23 వరకు వరుసగా 24 సీజన్లలో గోల్ చేయగా.. తాజాగా రొనాల్డో ఆ రికార్డును బద్దలు కొట్టాడు.**
**మరో 23 గోల్స్ దూరంలో..!అల్ రియాద్‌పై సాధించిన గోల్ రొనాల్డో కెరీర్‌లో 977వ అధికారిక గోల్. దీంతో చారిత్రాత్మక 1,000 గోల్స్ మైలురాయికి అతను కేవలం 23 గోల్స్ దూరంలో ఉన్నాడు.**
**రొనాల్డో సాధించిన గోల్స్:* రియల్ మాడ్రిడ్: 450* మాంచెస్టర్ యునైటెడ్: 145* జువెంటస్: 101* స్పోర్టింగ్: 5* అల్ నస్ర్: 130* పోర్చుగల్ (జాతీయ జట్టు): 146**
**మొత్తం: 977 గోల్స్**

# అసలైన అందం ఆత్మవిశ్వాసమే: త్రిప్తి డిమ్రి

తన నటన, అందంతో ఓవర్ నైట్ స్టార్‌గా మారిన త్రిప్తి డిమ్రి వరుస అవకాశాలు అందుకుంటున్నారు. 'యానిమల్' చిత్రంతో ఇండస్ట్రీకి వచ్చి తనదైన సత్తాచాటిన ఆమె తెలుగు, హిందీ ఇండస్ట్రీల్లో సినిమాలు చేస్తున్నారు. గత ఏడాది 'ధడక్2' సినిమాతో విమర్శకుల ప్రశంసలు పొందిన ఈ భామ.. తెలుగులో ఓ భారీ ప్రాజెక్ట్ చేయబోతున్నారు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సందీప్ రెడ్డి వంగా కాంబోలో రాబోతున్న 'స్పిరిట్'లో త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా చాన్స్ దక్కించుకున్నారు. ప్రస్తుతం షూటింగ్‌లో పాల్గొంటున్న ఆమె.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొని ఆసక్తికర కామెంట్స్ చేశారు. కాన్ఫిడెన్స్, గ్లామర్, ఆకర్షణ.. ఈ మూడింటిలో మీరు దేనికి ఎక్కువగా ప్రాధాన్యం ఇస్తారని యాంకర్ అడగ్గా.. త్రిప్తి ఏమాత్రం తడబడకుండా ఆత్మవిశ్వాసమే అసలైన అందం అని చెప్పారు. తన దృష్టిలో కాన్ఫిడెన్స్ అనేది బయట నుంచి ఎక్కడి నుంచో తెచ్చుకునేది కాదని ఆమె అన్నారు.

ఒక్కసారి మనపై మనకు పూర్తి నమ్మకం ఏర్పడితే మిగిలినవన్నీ దానంతట అవే మనల్ని అనుసరిస్తాయని తెలిపారు. వయసు పెరిగే కొద్దీ అందం, ఆకర్షణపై తన ఆలోచనా విధానం పూర్తిగా మారిపోయిందని త్రిప్తి వెల్లడించారు. చిన్నతనంలో కేవలం శారీరక రూపం, పైకి కనిపించే అందం మాత్రమే ముఖ్యమనుకునేదాన్నని, కానీ ఇప్పుడు తన ఆలోచన పూర్తిగా మారిందని చెప్పారు. నిజమైన ఆకర్షణ అంటే మనపై మనకున్న నమ్మకం, స్వయం గౌరవం, సొంతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకునే శక్తి కలిగి ఉండటమేనని ఆమె చెప్పుకొచ్చారు. నలుగురిలోకి వెళ్లేముందు తనని తాను ప్రశాంతంగా ఉంచుకోవడానికి ప్రాధాన్యం ఇస్తానని పేర్కొన్నారు.



# ఆరోజు అన్నయ్య దూరమవుతాడేమోనని ఏడ్చాను: పవన్ కల్యాణ్

చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భావోద్వేగ పోస్టు పంచుకున్నారు. పలు ఆసక్తికర విషయాలను ఆయన గుర్తుచేసుకున్నారు. ''కాలేజీ చదువు కోసం అన్నయ్య ఇంటికి దూరంగా ఉన్నారు. వేసవి సెలవులకు ఆయన ఇంటికి రావడం మాకు ఒక పండగలా ఉండేది. తిరిగి కాలేజీకి వెళ్లేటప్పుడు ఎంతో బాధపడేవాళ్లం. ఆయన మళ్లీ సెలవులకు వచ్చే వరకు ఇంట్లో ఆ సందడి ఉండేది కాదు. నేను స్కూల్లో చదివే రోజుల్లో అన్నయ్య పక్కన నడవడం కూడా నాకు గర్వంగా ఉండేది. ప్రపంచంలోనే గొప్ప వ్యక్తి పక్కన నడుస్తున్నానని భావించే వాడిని. ఆయన హీరో కాకముందే నాకు హీరో. నేను ఆయనకు అభిమానిని. షూటింగ్‌ల కోసం ఇతర దేశాలు వెళ్లినప్పుడు ఎన్నో బహుమతులు తెచ్చేవాడు. ఎప్పుడూ మా సంతోషాన్నే కోరుకుంటాడు''

''అన్నయ్యకు పెళ్లి అయినప్పుడు ఎక్కడ మాకు దూరమవుతారేమోనని భయపడి ఒక గదిలో నిశ్శబ్దంగా ఏడ్చాను. అప్పుడు ఆయన వదినను నా దగ్గరకు తీసుకువచ్చి.. 'రా.. ఈరోజు నీకు ఒక పెద్ద మనిషిని పరిచయం చేస్తాను' అన్నారు. నేను ఎందుకు ఏడుస్తున్నానో చూసి వాళ్లిద్దరూ నవ్వుకున్నారు. అప్పటి నుంచి వాళ్లిద్దరూ నాపై చూపిస్తున్న ప్రేమను చెప్పడానికి నాకు పదాలు సరిపోవు. అన్నయ్య ఎన్నోసార్లు షూటింగ్‌లలో గాయపడ్డాడు. చెన్నై వేడి, ఉక్కపోతలో 18 గంటల కష్టపడి పనిచేసి.. అర్ధరాత్రి నిలబడటానికి కూడా ఓపిక లేని స్థితిలో ఇంటికి వచ్చేవాడు. ఆయన కష్టంపై ఆధారపడి బతుకుతున్నందుకు అప్పుడు చాలా బాధపడేవాడిని. ఎప్పుడూ నన్ను ఒక్కమాట కూడా అనలేదు. నాకు ఆయన మాత్రమే హీరో'' అంటూ చిరుకు విషెస్ చెప్పారు.



**కల్యాణ్ బాబూ.. నువ్వు నాక్కూడా స్ఫూర్తిగా నిలిచావు: మెగాస్టార్**

తన సోదరుడు పవన్ కల్యాణ్ పంచుకున్న భావాలపై చిరంజీవి భావోద్వేగంతో స్పందించారు. ''ప్రియమైన కల్యాణ్ బాబూ.. నీ మాటలు మన జీవితంలోని అత్యంత విలువైన అధ్యాయాలను మరోసారి గుర్తుకు తెచ్చి భావోద్వేగానికి గురిచేశాయి. నువ్వు ప్రస్తావించిన నా ప్రేమ, త్యాగాలు వాస్తవానికి మీ అన్నయ్యగా అవి నా బాధ్యత, ఆప్యాయతలు. ఇప్పుడు ప్రజల కోసం నువ్వు చూపుతున్న అచంచల ధైర్యం, పట్టుదల, మన భారతదేశం పట్ల నీకున్న ప్రేమను చూస్తుంటే, నాకెంతో గర్వంగా ఉంది. కొన్ని లక్షల మందికి నువ్వో బలంగా, స్ఫూర్తిగా మారావు. నువ్వు నన్ను నీ హీరో అంటావు కానీ, నీ నిజాయతీ, పట్టుదల, నిస్వార్థమైన ప్రయాణం నన్ను కూడా ఎన్నో విధాలుగా స్ఫూర్తిపొందేలా చేశాయి. ఈ అందమైన జ్ఞాపకాల కానుకను ఇచ్చినందుకు ధన్యవాదాలు. కల్యాణ్ బాబూ, నీ ప్రేమ నా జీవితంలో లభించిన గొప్ప ఆశీర్వాదాల్లో ఒకటి. ఎప్పటికీ నిన్ను ప్రేమిస్తూనే ఉంటాను'' అని చిరంజీవి స్పందించారు.

# మహిమా మక్వానా గ్లామరస్ లుక్స్ వైరల్!

మహిమా మక్వానా భారతదేశానికి చెందిన సినిమా, టెలివిజన్ నటి. 1999 ఆగస్టు 5న జన్మించిన ఆమె 'మిలే జబ్ హమ్ తుమ్', 'బాలికా వధు' వంటి సీరియల్స్‌తో బాలనటిగా టెలివిజన్ రంగంలోకి అడుగు పెట్టారు.

అనంతరం 'సప్నే సుహానే లడక్‌పాన్ కే'లో రచన పాత్ర ద్వారా మంచి గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఆ తర్వాత మహిమా మక్వానా సినిమాల్లోనూ నటించారు. 2017లో వచ్చిన 'వెంకటాపురం' చిత్రంలో చైత్ర పాత్రలో కనిపించారు. 2019లో 'టేక్ 2' అనే షార్ట్ ఫిల్మ్‌లో నటించారు. 2021లో 'మోసగాళ్ళు' చిత్రంలో సోహా పాత్రలో, 'అంతిమ్: ది ఫైనల్ ట్రూత్'లో మందన 'మండ' చావడా పాత్రలో కనిపించారు. ప్రస్తుతం 'బాస్ కరో ఆంటీ', 'ప్రాజెక్ట్ లవ్' వంటి ప్రాజెక్టుల్లోనూ భాగమవుతున్నారు.

ఇక తాజాగా ఈ ముద్దుగుమ్మ తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని ఫొటోలను పోస్ట్ చేసింది. ఇందులో టైట్ స్లీవ్‌లెస్ డ్రెస్‌లో హాట్ లుక్‌లో కనిపిస్తూ ఫొటోలకు స్టిల్స్ ఇచ్చింది. తన ఫ్రంట్, బ్యాక్ లుక్ హైలైట్ అయ్యేలా ఫొటోలకు పోజులిచ్చి ఆకట్టుకుంది. ఈ ఫొటోల్లో మహిమా తన కురులను అందంగా కొప్పులా చుట్టి, కొన్ని వెంట్రుకలు ముఖంపై పడేలా స్టైలిష్‌గా కనిపించింది. మొత్తంగా ఆమె గ్లామరస్ లుక్, స్కిన్ షోతో ఈ ఫొటోలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రస్తుతం మహిమా మక్వానా తాజా ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతున్నాయి.

# 'డేవిడ్ రెడ్డి' షూటింగ్ అప్‌డేట్!

'డేవిడ్ రెడ్డి'గా ప్రేక్షకుల్ని పలకరించనున్నారు కథానాయకుడు మంచు మనోజ్. ఆయన టైటిల్ పాత్రలో నటిస్తున్న ఈ సినిమాని హనుమా రెడ్డి యక్కంటి తెరకెక్కిస్తున్నారు. భరత్ మోటుకూరి, వెంకట్ రెడ్డి నల్ల గంగుల నిర్మిస్తున్నారు. మరియా ర్యాబోషాప్కా కథానాయిక. ఈ చిత్రం ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోంది. దాదాపు నెల రోజులుగా సాగుతున్న ఈ షెడ్యూల్‌లో భాగంగా బాలీవుడ్ నటి సౌండస్ మౌఫకీర్‌పై ఓ ప్రత్యేక గీతాన్ని తెరకెక్కిస్తున్నారు. దీనికి శ్రేష్ఠి వర్మ నృత్యరీతులు అందిస్తున్నారు. అలాగే మరోవైపు మనోజ్, సముద్రఖని, రమ్యకృష్ణలపై కీలక క్లైమాక్స్ ఫైట్‌ని చిత్రీకరిస్తున్నారు. ఈ పోరాట ఘట్టం చాలా కొత్తగా, ఆసక్తికరంగా ఉంటుందని.. దీనితో పాటు ప్రత్యేక గీతం సినిమాకి ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర వర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఇది 18971920 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగే ఆసక్తికర కథతో రూపొందుతున్న సినిమా. ఇందులో మనోజ్ శక్తిమంతమైన యోధుడిలా.. సరికొత్త లుక్‌లో అలరించనున్నారు. ఈ చిత్రానికి సంగీతం: రవి బస్రూర్, ఫైట్స్: సుప్రీమ్ సుందర్, వింగ్ చున్ అంజి, కూర్పు: ఉజ్వల్ కులకర్ణి, ప్రొడక్షన్ డిజైన్: తాళ్లూరి కృష్ణ మోహన్, ఛాయాగ్రహణం: వేణు ఆచార్య.







# నయనతార 'హాయ్' సినిమా విశేషాలు

లేడీ సూపర్ స్టార్ నయనతార, యంగ్ హీరో కవిన్ జంటగా నటించిన రొమాంటిక్ కామెడీ చిత్రం 'హాయ్'. విష్ణు ఎడవన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుని.. ఆగస్టు 28న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రాబోతోంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో పాల్గొన్న నయనతార పలు ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. "'హాయ్' అనేది చాలా క్యూట్ అండ్ స్వీట్ లవ్ స్టోరీ. నా కెరీర్‌లో వచ్చిన బ్లాక్‌బస్టర్ సినిమా 'యారడి నీ మోహిని' (తెలుగులో వెంకటేష్, త్రిష నటించిన 'ఆడవారి మాటలకు అర్థాలే వేరులే' తమిళ రీమేక్) లాంటి ఒక మంచి ఫ్యామిలీ అండ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్‌ను మనం చూసి చాలా కాలమైంది. ఈ 'హాయ్' చిత్రం కూడా దాదాపు అదే తరహా అనుభూతిని ఇస్తుంది. అయితే ఆ పాత సినిమా కంటే ఇది కాస్త మోడరన్‌గా, ఈనాటి కాలానికి తగ్గట్టుగా ఉంటుంది" అని తెలిపారు. కుటుంబ నేపథ్యం గురించి చెబుతూ.. "'యారడి నీ మోహిని' చిత్రంలో చాలా మంది నటీనటులతో కూడిన ఒక పెద్ద ఉమ్మడి కుటుంబం కనిపిస్తుంది. కానీ ఈ 'హాయ్' సినిమాలో మాత్రం చాలా సింపుల్, క్యూట్, అండ్ బడ్జెట్ ఫ్రెండ్లీ చిన్న కుటుంబం ఉంటుంది. కుటుంబ బంధాలు, ప్రేమ, వినోదం కలగలిపిన చిత్రం ఇది" అని నయన్ చెప్పుకొచ్చారు. కథలోని పాత్రల స్వభావం గురించి చెబుతూ.. ప్రేమ, పెళ్లి చూపుల్లో వరుసగా తిరస్కరణకు గురయ్యే ఒక సాధారణ యువకుడికి, సమాజపు పాత ఆలోచనలను పట్టించుకోని ఒక స్వతంత్ర భావాలున్న యువతికి మధ్య అనుకోకుండా పెళ్లి జరగడం, ఆ తర్వాత ఒక వైపే ఉన్న ప్రేమ బంధం నిజమైన ప్రేమగా ఎలా మారింది అనే పాయింట్ చాలా చక్కగా చూపించారని దర్శకుడిని నయనతార ప్రశంసించారు.

This newspaper is Owned and Published by **GUNDEBOINA VENKANNA** from 2-7-76, GURUKRUPA COMPLEX, UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500047. Phone Number: 9440906108.
Editor: **GUNDEBOINA VENKANNA** and Printed at 1-5-431/20/4, JONNABANDA, OLD ALWAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500010.
PRGI REGD No.: **TGBIL/26/A6717**. www.rajyasamskarana.com.